# ఏపీ సీఎం చంద్రబాబుతోనే ప్రజల వద్దకు పాలన సాధ్యమవుతోంది

**సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంతో ప్రజలకు సత్వర న్యాయం జరుగుతోంది**

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



చిత్తూరు :రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే ప్రజలు వద్దకు పాలన సాధ్యమవుతోందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ అన్నారు.సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా.., శుక్రవారం చిత్తూరు నియోజకవర్గం, చిత్తూరు 16 వార్డు, దుర్గా నగర్ కాలనీలోని రాశి నగర్ కాలనీలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ పాల్గొన్నారు. అంతకుముందు 16వ వార్డుకు చేరుకున్న ఎంపీ, ఎమ్మెల్యేలకు రాశి నగర్ కాలనీ కూటమి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యేలు ఆ ప్రాంతంలోని గడప గడప కెళ్ళి సుపరిపాలనలో తొలి అడుగుకు సంబంధించిన కరపత్రాలను పంచుతూ.., ప్రజా సంక్షేమం కోరి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ.., వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలో తెలియజేస్తూ.. ముందుకు సాగారు. అంతేకాకుండా స్థానికంగా నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుంటూ.., కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తూ.., మరి కొన్నింటిని తక్షణం పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వృద్ధాప్య, వితంతువు, ఒంటరి మహిళలు, కిడ్నీ బాధితులు,

ప్రత్యేక ప్రతిభావంతులకు సకాలంలో పింఛన్ ను అందజేస్తున్నారా లేదా.., కూటమి ప్రభుత్వం పాలన ఎలా ఉంది అంటూ ఆరా తీశారు. ఇందుకు ప్రజలు ,లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. తర్వాత చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ... మాది ప్రజా ప్రభుత్వమన్నారు. ఏడాది పాలనలో సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువ చేసి, వారి జీవితాలలో వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ప్రజలు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనాదక్షతను, ఇది మంచి ప్రభుత్వమని కొనియాడుతున్నారని ఎంపీ, ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చూడా ఛైర్పర్సన్ కఠారి హేమలత, నగరపాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్, కార్పోరేటర్ అశోక్, 16 వార్డు టిడిపి ఇన్చార్జ్ చిట్టిబాబు , ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# బేయర్ ఫెలుజిత్ తో అన్ని రకాల మొక్కలకు రక్షణ

**వరి పండించే రాష్ట్రాలన్నింటిలో అందుబాటులో ఉంటుంది**

**క్రాప్ సైన్స్ విభాగం క్లస్టర్ కమర్షియల్ లీడ్ మోహన్ బాబు**

తిరుపతి జూలై 11 మనం న్యూస్ : వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ వంటి జీవ శాస్త్ర రంగాలలో కీలక సామర్థ్యాలు కలిగిన ప్రపంచ సంస్థ బేయర్, వరి సాగులో పాముపోడ తెగులు నుంచి అన్ని మొక్కల భాగాలకు రక్షణ కల్పించడానికి వినూత్న శిలీంద్ర సంహారిణి అయిన ఫెలుజిత్‌ను రూపొందించినట్టు బేయర్ క్రాప్ సైన్స్ విభాగం క్లస్టర్ కమర్షియల్ లీడ్ మోహన్ బాబు అన్నారు. ఈ ఉత్పత్తి జూలై నెల నుంచి దేశంలోని ముఖ్యమైన వరి పండించే రాష్ట్రాలన్నింటిలో అందుబాటులో ఉంటుందని చెప్పారు.తెగుళ్లు, వ్యాధుల నుంచి పెరుగుతున్న సవాళ్లతో వ్యవసాయ రంగం పోరాడవలసి వస్తున్న పరిస్థితుల్లో.. నేలలో ఉద్భవించే ఈ నిరంతర వ్యాధిని రైతులు ఎదుర్కునే విధానాన్ని మార్చడానికి పెన్ఫ్లుఫెన్, టెబుకోనజోల్‌లను కలిపిన ప్రత్యేకమైన ఫార్ములాతో సిద్ధంగా ఉందన్నారు. దీనిని వినియోగిస్తే దాని ద్వంద్వ చర్య ద్వారా మొక్క దేహం అంతటా పాముపోడ తెగులు పెరుగుదలను సమర్థవంతంగా నిరోధిస్తుందన్నారు. రైతులకు పంట దిగుబడి నాణ్యతను పెంచే నమ్మకమైన పరిష్కారాన్ని అందిస్తుందన్నారు.ప్రస్తుత మార్కెట్ ప్రమాణాల కంటే రెండు రెట్లు ఎక్కువ ఉండే ఉన్నతమైన సామర్థ్యాన్ని ఒక్క బేయర్ ఫెలుజిత్ స్ప్రే అందిస్తుందన్నారు. రైతులు అనేక రకాలను వినియోగించాల్సిన అవసరం, భారం లేకుండా సమర్థవంతమైన వ్యాధి నియంత్రణను సాధించవచ్చునని చెప్పారు. రైతులకు అత్యంత ప్రభావవంతమైన పరిష్కారం ఫెలుజిత్ , ఇది వారి వ్యవసాయ పద్ధతులను క్రమబద్ధీకరిస్తూనే పోడ తెగులుపై అద్భుతమైన నియంత్రణను అందిస్తుందన్నారు. ప్రపంచ ఆహార భద్రతలో వరి కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో, తక్కువ వ్యయ ప్రయాసలు, పద్ధతులతో వ్యాధిని సమర్థవంతంగా నిర్వహించడానికి, తమ వనరులను సరైన విధంగా వినియోగించడానికి పెరుగుతున్న వ్యవసాయ సవాళ్ల మధ్య లాభదాయకతను పెంచడానికి ఈ ఆవిష్కరణ రైతులకు అవకాశం ఇస్తుందన్నారు.

ఫెలుజిత్ యూఎస్‌పీ దాని ద్వంద్వ క్రియ ఫార్ములాలో ఉంది, పోడ తెగులు కు కారణమయ్యే ప్రధాన జీవి అయిన రైజోక్టోనియాను ఎదుర్కోవడానికి రెండు క్రియాశీల పదార్థాల బలాలను ఇది మిళితం చేస్తుందన్నారు. ఈ వినూత్న విధానం ప్రభావవంతమైన నియంత్రణను నిర్ధారించడమే కాకుండా అప్లికేషన్ సామర్థ్యాన్ని మెరుపరచడం ద్వారా స్థిరమైన వ్యవసాయ పద్ధతులకు మద్దతు ఇస్తుందని చెప్పారు.

# శ్రీకాళహస్తిలో పోలీస్ కవాతు





శ్రీకాళహస్తి (ప్రతినిధి )జూలై 11 మనం న్యూస్: శ్రీకాళహస్తిలో డి ఎస్ పి నరసింహమూర్తి ఆధ్వర్యంలో గురువారం రాత్రి పోలీసులు కవాతు చేశారు ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణ ప్రజలకు చట్టాలపై అవగాహన మేమున్నామనే భరోసా కల్పించారు అందులో భాగంగా పట్టణంలోని ఏం ఎం వాడ మంచినీళ్లు కుంట పూసల వీధి వి ఎం పల్లి పోలీసులు కావాతు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐలు గోపి నాగార్జున రెడ్డి తిమ్మయ్య రవి నాయక్ స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు

# జూలై ఒకటో తేదీ నాటికి జిల్లాలో 15,71,402 మంది ఓటర్లు ఉన్నారు

**జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమ**



(చిత్తూరు, జూలై 11 మనం న్యూస్):జూలై ఒకటో తేదీ నాటికి జిల్లాలో 15,71,402 మంది ఓటర్లు ఉన్నారు అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డిఆర్ ఓ కె. మోహన్ కుమార్ తో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారదర్శకమైన ఓటరు జాబితా తయారీ చేయడంలో భాగంగా మరణించిన వారి పేర్లను తొలగించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఎలెక్షన్ సెల్ అధికారులు సమన్వయం చేసుకుని ప్రతినియోజక వర్గంలో సచివాలయం వారీగా మరణించిన వారిని ఓటర్ల జాబితా నుండి తొలగించే ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని, ప్రతి మూడు నెలలకు ఒకసారి ఓటర్ల జాబితా తయారు చేసి రాజకీయ పార్టీ నాయకులకు అందజేయడం జరుగుతుంది. అందులో మీ సలహాలు సూచనలు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు,

రివిజన్ 3 కింద ఏప్రిల్ 2025 నుండి జూన్ 2025 వరకు కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. 7 నియోజకవర్గంలో మరణించిన వారి సంఖ్య 874 మంది ఓటర్లను తొలగించడం జరిగింది, షిఫ్ట్ ఓటర్లు 833 గుర్తించడం జరిగింది. రిపీటెడ్ ఓటర్లు 542 ఓటర్లను గుర్తించడం జరిగింది, మొత్తం 2249 ఓటర్లను గుర్తించడం జరిగిందని తెలిపారు. ఫారం 6, ఫారం-8 కింద 3,049 నంది ఓటర్లు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 10,615 మంది ఓటర్లకు ఎపిక్ కార్డులు పోస్టల్ ద్వారా ఓటర్లకి అందజేయడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. బిఎల్వోలుకి ప్రాపర్ గా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతి మూడు నెలలలోకొకసారి ఓటరు జాబితా తయారీ చేయడం జరుగుతుందని తెలిపారు.టిడిపి పార్టీ ప్రతినిధి సురేంద్ర కుమార్, పోలింగ్ స్టేషన్ లను ప్రజలకు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో కొత్తగా ఓటర్లు నమోదైన వారికి కార్డుల పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని బిజెపి పార్టీ ప్రతినిధి అట్లూరి శ్రీనివాసులు, ఒక నియోజకవర్గం నుండి మరొక నియోజకవర్గానికి ఓటర్ల జాబితాలో పేర్లను మార్పుకు సంబంధించి అంశాలను పరిశీలించాలని సిపిఎం పార్టీ ప్రతినిధి గంగరాజు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశానికి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులైనటి వైఎస్ఆర్ సిపిఎన్.ఉదయ్ కుమార్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి బాల సుబ్రహ్మణ్యం, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ పరదేశి మరియు ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ వాసుదేవన్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### చిత్తూరులో 5వ రాష్ట్ర స్థాయి న్యాయమూర్తుల శిక్షణ తరగతులు

# ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప వరం యోగ

**ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**యోగాతో ఆరోగ్యాన్ని ఆధ్యాత్మికతను ప్రశాంతమైన జీవనాన్ని పొందండి**

**చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

(చిత్తూరు, జూలై 11,మనం న్యూస్) : ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప వరం యోగ అని, ప్రతి వ్యక్తికి యోగా నిత్యజీవితంలో ఒక భాగం కావాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పివికేఎన్ ప్రభుత్వ కాలేజ్ నందు నిర్వహించిన 5వ రాష్ట్ర స్థాయి న్యాయమూర్తుల శిక్షణ తరగతులకు చిత్తూరు ఎంపీ, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ యోగా ప్రజల నిత్యజీవితంలో ఒక భాగం కావాలని, ప్రజలు ఆరోగ్యవంతమైన జీవనం గడపడానికి దైనందన జీవితంలో యోగా సాధన నిరంతర ప్రక్రియగా ఉండాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన యోగా%శీ%ద్ర కార్యక్రమాలను గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు విజయవంతంగా నిర్వహించినందుకు ప్రతి ఒక్క అధికారికి అభినందనలు తెలిపారు. అధికారులు మరియు సిబ్బంది కృషి వల్లనే యోగా కార్యక్రమాన్ని నిర్వహించామని ప్రతిరోజు యోగా తప్పకుండా పాటిస్తే ఆరోగ్యం ఎంతో బాగుంటుందని తెలిపారు.

చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ యోగాతో ఆరోగ్యాన్ని ఆధ్యాత్మికతను ప్రశాంతమైన జీవనాన్ని గడపగలమని తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని ఈ అవకాశాన్ని ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 18 గంటలు మన కోసం పనిచేస్తున్న వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని తెలిపారు. యోగా ను నెల రోజుల కార్యక్రమంగా కాకుండా నిరంతర జీవన విధానంగా భావించి సాధన చేయాలని, యోగా ద్వారా ప్రజల మానసిక, శారీరక దృఢత్వం మెరుగుపడుతుందన్నారు. శ్వాస మీద ధ్యాస నిలిపి ప్రతి రోజు యోగా చేయండి.. సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందండని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ ఎస్.అముద, చూడ చైర్మన్ కటారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, టిడిపి నాయకులు, స్థానిక అధికారులు, పివికెఎన్ ప్రిన్సిపాల్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం: ఈ.ఈ.

**వి. చంద్ర శేఖర్ రావ్**

తిరుపతి, జూలై 11,మనం న్యూస్ :తిరుపతిలో నీ నార్త్ సెక్షన్ , దామినేడు సెక్షన్, ఈస్ట్ సెక్షన్, సౌత్ సెక్షన్, మంగళం సెక్షన్, అవిలాల సెక్షన్ మరియు రాజీవ్ నగర్ సెక్షన్ నందు 33 /11 కె వి. పోస్టల్ కాలని, దామినేడు ఫీడర్ , 33 /11 కె.వి. ఇస్కాన్ ఎస్.ఎస్ లో నీ కె.వి. అలిపిరి ఫీడర్ భవానీ నగర్, 33/ 11 కె.వి క్రాంతి నగర్, ఫీడర్లకి సంబంధించి విద్యుత్ మరమ్మత్తులు మరియు ట్రీ కటింగ్ కారణంగా విద్యుత్ సరఫరా నిలుపుదల జరుగును అనగా తేదీ 12.07.2025 శనివారం నాడు ఉదయం 09.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంట వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగును అని ఆపరేషన్ టౌన్ డివిజన్ ఏపి. ఎస్పి.డి.సీ.ఎల్ విద్యుత్ ఈ.ఈ . విన్నకోటిచంద్ర శేఖర్ రావ్ శుక్రవారం నాడు ఒక పత్రిక ద్వారా తెలిపారు. విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు , పోస్టల్ కాలని , రేణిగుంట రోడ్డు, సి.పి.ఆర్ అపార్ట్మెంట్, దామినేడు పాత ఇల్లు, కాలేజీ, మెటర్నరీ హాస్పిటల్, డాక్టర్స్ క్వార్టర్స్, స్విమ్స్ హాస్పిటల్ , బర్డ్స్ హాస్పిటల్, ఏమ్ .సి.ఆర్ కాలని, అంబేద్కర్ కాలని, గాలి విధి, అనంత విధి, మంచాల విధి, త్యాగరాజ కాలని, సింగాలగుంట, వరద రాజ నగర్ , హౌసింగ్ బోర్డు కాలని, రామ చంద్ర నగర్, ఎన్.జి.ఓ కాలని ,ద్వారక నగర్, కె.టి రోడ్డు, ఖాదీ కాలని, సప్తగిరి నగర్, అలిపిరి రోడ్డు, మధుర నగర్, కొర్లగుంట, అశోక్ నగర్, రెడ్డి %డ% రెడ్డి కాలని, టీ.కె. స్ట్రీట్, దొడ్డ పురం, తుడ ఆఫీసు రోడ్డు , రైల్వే కాలని, సుందరయ్య నగర్, మాస్క్ రోడ్డు, వి.వి. మహల్ రోడ్డు, తాతయ్య గుంట, శ్రీనగర్ కాలని, గాంధీ పురం , తిరుమల నగర్, మహిళా యూనివర్సిటీ ఏరియా, శ్రీ దేవి కాంప్లెక్స్, డి.ఈ. ఆఫీసు, నవాబ్ పేట , జబ్బార్ లే అవుట్ , నిమ్మకాయల విధి, బండ్ల విధి, టాటా నగర్, చిన్నకాపు విధి, పెద్ద కాపు విధి, ఎస్.టి.వి నగర్, వెంకట్ రెడ్డి కాలని, కెన్నెడీ నగర్, క్రాంతి నగర్ , అంబేద్కర్ నగర్, అరుణోదయ నగర్, సత్య నారాయణ పురం, శివ జ్యోతి నగర్, ఎస్.ఎల్. వి నగర్, లేపాక్షి కాలని, మాధవ నగర్, గోవింద నగర్, ఎర్ర మిట్ట, టీ.ఎన్. పాలెం, గెస్ట్ లైన్, బి.టి.ఆర్ పురం, పి.డి నగర్, వేదాంత పురం, కలశం బిల్డింగ్ , అవిలాల తదితర పరిసర ప్రాంత వినియోగదారులు సహకరించవలాసినది గా కోరడమైనది అని ఆయన తెలిపారు.....



## గాయపడిన వ్యక్తిని పరామర్శించిన గౌహతి సుబ్బారెడ్డి

పూతలపట్టు జూలై 11 (మనం న్యూస్): మామిడి రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడం కోసం బుధవారం బంగారుపాలెం మార్కెట్ యార్డుకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వచ్చిన వచ్చిన విషయం అందరికీ తెలిసిందే ఈ కార్యక్రమానికి వెళ్లిన పూతలపట్టు మండలం మద్దులయ్యగారి పల్లె చెందిన వైసిపి నాయకుడు జయపాల్ పోలీసులు అధికార పార్టీకి అత్యోత్సాహం చూపించడంతో ఆయన గాయపడినాడు శుక్రవారం ఆయన స్వగృహం నందు వైసిపి పార్టీ మహిళా నాయకురాలు గౌహతి సుబ్బారెడ్డి వైసీపీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోటుగనమ వెంకటరమణ ఆకనబట్టు సర్పంచ్ ఎంఎస్ మనీ షణ్ముగంపుష్ప రాజ్ పీఎస్ఆర్ అభిమానులు కలిసి వెళ్లి గాయపడిన జయపాలను పరామర్శించి ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వచ్చినారు గాయపడిన అతను గతంలో బయట పల్లి మాజీ ఉపసర్పంచ్ గాను మాజీ సింగల్ విండో డైరెక్టర్ గాను పనిచేయడం జరిగిందని ఆమెఒక ప్రకటనలో తెలిపారు

## కార్యదర్శుల మండల స్థాయి నూతన కమిటీ నియామకం




రామసముద్రం, జులై 11 మనం న్యూస్:రామసముద్రం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ గఫూర్ ఆధ్వర్యంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శుల మండలస్థాయి కమిటీ ఎంపిక జరిగింది. కమిటీ అధ్యక్షుడిగా మునిస్వామి నాయక్, ఉపాధ్యక్షుడిగా రెడ్డి శేఖర్, కోశాధికారిగా లత, ప్రసన్న, ప్రధాన కార్యదర్శిగా మారప్ప, మీడియా ప్రతినిధిగా రెడ్డి శేఖర్, కమిటీ సభ్యులుగా నాగరాజు, చిరంజీవి, ప్రకాష్, ఇర్ఫాన్, రమేష్, రెడ్డి ప్రసాద్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కమిటీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు.

## ఆడికృత్తిక పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బొజ్జల



శ్రీకాళహస్తి (ప్రతినిధి )జూలై 11 మనం న్యూస్: శ్రీకాళహస్తి ఆలయం అనుబంధ ఆలయమైన విజ్ఞానగిరిపై వెలసి ఉన్న కుమారస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 19 నుంచి ప్రారంభం కానున్నాయి అందులో భాగంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శుక్రవారం ఊరందరు లోని తన నివాసం వద్ద ఆడికృతిక వాల్ పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు 19 భరణి 26 కృతిక 21 తెప్పోత్సవం 22 శ్రీ వల్లి దేవి సేన సమేత సుబ్రమణ్య స్వామి కళ్యాణం నిర్వహించేందుకు ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి అర్చకులు అర్ధగిరి ఏ ఈ ఓ మోహను హరిబాబు యాదవ్ లక్ష్మణ్ ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వంలో కార్పెంటర్స్ యొక్క సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..



నూతనంగా ఎన్నికైన విశ్వకర్మ కార్పెంటర్స్ అసోసియేషన్ నేతలు శుక్రవారం మాజీ శాసన సభ్యులు తెదేపా నాయకులు సీకే.బాబు గారిని,ఆయన సతీమణి శ్రీమతి డా.సీకే.లావణ్య బాబు గార్లను మర్యాదపూర్వంగా కలిశారు.అనంతరం తమ సమస్యలను జననేతకు విన్నవించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సీకే.బాబు గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో కార్పెంటర్స్ యొక్క సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## మధ్యాహ్న భోజన రేట్లు పెంచండి: డిమాండ్

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజన పథకం రేట్లు పెంచాలని వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ట్రెజరర్ వి. రెడ్డి శేఖర్ రెడ్డి డిమాండ్ చేసారు. ప్రైమరీ పాఠశాలలకు 1అక్టోబర్ 22 సంవత్సరం నుండి కేంద్ర ప్రభుత్వం 5.45 రూ చొప్పున ఎండీఎం ధరలను నిర్ణయించింది. అయితే దానికి రాష్ట్ర ప్రభుత్వం 0.43 ను అదనంగా కుకింగ్ కాస్ట్ గా మంజూరు చేస్తూ 5.88 రూ గా నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది యూపీ, హై స్కూల్స్ కు కేంద్రం 8.17 రూ. నిర్ణయిస్తే దానికి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా 40 పైసలు కుకింగ్ కాస్ట్ మంజూరు చేస్తూ మొత్తం 8.57 గా నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పుడు ప్రైమరీ కి రూ.6.19 చొప్పున, యూపీ, హై స్కూల్స్ కు రూ.9.26 చొప్పున కేంద్రం పెంచింది. ఇంకా రాష్ట్ర ప్రభుత్వం ఎండీఎం కుకింగ్ కాస్ట్ పెంపు పై ఎటువంటి నిర్ణయం తీసుకోకుండా పాత రేట్లు చెల్లించడం తగదని, వెంటనే కొత్త రేట్లు తో ఉత్తర్వులు జారీ చేయాలని వినతి చెసారు. పప్పు దినుసులు, నూనె మరియు కూరగాయలు రేట్లు భారీగా పెరిగిన నేపథ్యంలో వారికీ నష్టం కలుగకుండా ధరలు పెంచాలి అన్నారు.అదేవిదంగా భోజనం తయారీ కార్మికులకు వేతనం కనీసం 5వేలకు పెంచాలని డిమాండ్ చేశారు.

## పుంగనూరులో రోటరీ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం





పుంగనూరు జూలై 11 మనం న్యూస్: పుంగనూరు రోటరీ సెంట్రల్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం 2025-26 సంవత్సరానికి గాను పుంగనూరు రోటరీ సెంట్రల్ అధ్యక్షుడిగా నాన బాల గణేష్, కార్యదర్శిగా సిఎస్ రాజారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం జరిగే ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రోటరీ డిస్టిక్ గవర్నర్ నామినీ శ్రీమతి హరిణి రవీంద్రనాథ్ పాల్గొంటున్నారు. కార్యక్రమానికి జిల్లా రోటరీ నాయకులు చైతన్య, హేమచంద్ర మాగం, రామ్మోహన్ రెడ్డి హాజరుకానున్నారు. డైరెక్టర్లుగా డాక్టర్ విజయ్ కుమారి, డా. ప్రభాకర్, శరన్ కుమార్, త్యాగరాజు, భాస్కర్, అనిల్, జాన్, నాగిరెడ్డి, సురేష్, హరిప్రసాద్ తదితరులు ప్రమాణం చేయనున్నారు.



## ఘనంగా ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం

పుంగనూరు జూలై 11 మనం న్యూస్: పుంగనూరు పట్టణంలోని ఆర్టీసీ డిపో ఆవరణంలో ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ 74వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. యూనియన్ అధ్యక్షుడు జేఎన్ఆర్ రెడ్డి యూనియన్ ఎర్ర జెండాను ఎగరవేశారు. కార్యదర్శి జీవి రమణ, వర్కింగ్ అధ్యక్షుడు గంగాధర్, జిల్లా జాయింట్ కార్యదర్శి జి.ఎన్.రెడ్డి, గ్యారేజ్ సెక్రెటరీ బావజాన్,అన్వర్ బాషా పాల్గొన్నారు

## క్షణికావేశాలతో వివాదాలకు పాల్పడవద్దు

### హద్దుమీరితే చర్యలు తప్పవు సీఐ నాగార్జున్ రెడ్డి



శ్రీకాళహస్తి (ప్రతినిధి )జూలై 11 మనం న్యూస్: ధర్మరాజుల తిరునాళ్లలో తలెత్తిన వివాదంలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో జరిగిన గొడవకు సంబంధించి కేసులు నమోదు చేశాం.. వారిని రిమాండ్ కు తరలించాం.. ఈ సంఘటనను దృష్టిలో ఉంచుకుని క్షణికావేశాలతో వివాదాలకు పాల్పడవద్దు. హద్దు మీరారంటే ఉపేక్షించేది లేదు. ప్రజాజీవనానికి, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే తాటతీస్తామంటూ రౌడీషీటర్లకు టూటౌన్ సీఐ నాగార్జున్ రెడ్డి హెచ్చరికలు జారీ చేశారు. వీఎంపల్లి, ఎంఎంవాడ, మంచినీళ్ల గుంట ప్రాంతాలకు చెందిన పలువురు రౌడీషీటర్లకు శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాలతో శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహ మూర్తి సూచనలతో జరిగిన ఈ కౌన్సిలింగ్ లో సీఐ మాట్లాడుతూ రౌడీషీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంటుందని, ప్రవర్తనను మార్చుకోవాలని సూచించారు. నేరం చేసినా, చేయించినా మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. రౌడీషీటర్ల కార్యకలాపాలపై ఆరా తీశారు. అంతకు ముందు వీఎంపల్లి ప్రాంతంలో గురువారం రాత్రి డీఎస్పీ ఆధ్వర్యంలో పోలీసు బలగాలతో కవాతు నిర్వహించారు. ఎంఎంవాడ, మంచినీళ్ల గుంట ప్రాంతాల్లో గస్తీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానికులకు నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించి అవగాహన కల్పించారు.

## పిల్లిగానిపల్లి గ్రామంలో జాతీయ కీటకజనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమం




శాంతిపురం మండలం జూలై 11 మనం న్యూస్: రాళ్ళబూదుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం రాళ్ళబూదుగూరు గ్రామపంచాయతీ పిల్లిగానిపల్లి గ్రామం నందు వైద్యాధికారిని డాక్టర్ ఉషారాణి ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రతి గృహానికి వెళ్లి ఆరోగ్యపరమైన సూచనలను చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి తద్వారా రోగాల బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చు అని తెలిపారు. ప్రతి గృహంలో లార్వా సర్వే చేసి, యాంటీ లార్వా ఆపరేషన్ నిర్వహించారు. జ్వరాలతో బాధపడుతున్న వారిని గుర్తించి రక్త పరీక్షలు నిర్వహించడం జరిగింది. సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో డెంగ్యూ నివారణ పద్ధతులను గూర్చి అవగాహన కల్పించడమైనది. పంచాయితీ కార్యదర్శి శివ శంకర్ ఆధ్వర్యంలో చెత్తను తొలగించి గ్రామాన్ని శుభ్రపరచడమైనది. రాళ్ళబూదుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది వెంకటరమణ, హైమావతి ఆధ్వర్యంలో పిల్లిగానిపల్లి గ్రామాన్ని పర్యవేక్షణలో ఉంచి అవసరమైన వారికి రక్త పరీక్షలు చేయించడం, యాంటీ లార్వా ఆపరేషన్ చేయనున్నట్టు తెలిపారు.గ్రామంలోని ప్రజలు దోమల లార్వాను గుర్తించి నీటి పరిసర ప్రాంతాలను శుభ్ర పరచడం, నీటి నిల్వ ఉండే పాత్రలపై మూత పెట్టడం చేయడం ద్వారా దోమలను నిర్మూలించ వచ్చు నని తెలిపారు. దోమలు నివారణ కొరకు పంచాయితీ వారిచే గ్రామం లో ఫాగింగ్ చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం సిబ్బంది గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు సాంకేతిక నైపుణ్యతలను పెంపొందించుకోవాలి




రామచంద్రాపుర: విద్యార్థులు ఎప్పటికప్పుడు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నైపుణ్యతలను పెంపొందించుకోవాలని జేఎన్ టీయూ - ఆయిల్ టెక్నాలాజికల్ ఫార్మాస్యూటికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి.వి. సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వెంకట్రామాపురం గ్రామంలో ఉన్న సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో 4వ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోపాటు, వృత్తి నైపుణ్యతను మెరుగుపరచుకోవాలని పిలుపునిచ్చారు. మైథిలి లైఫ్ సైన్సెస్ మేనేజింగ్ డైరెక్టర్ గోపినాథ్ రెడ్డి మాట్లాడుతూ నైపుణ్యం ఉన్నవారికి రానున్న రోజుల్లో మంచి ఉద్యోగావకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కళశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం. సిరంజన్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాక్షించారు. బి ఫార్మసీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు డిగ్రీ పట్టాలను ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లి దండ్రులు, వివిధ విభాగాధిపతులు, డైరెక్టర్ లక్ష్మయ్య, వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నరాజు, పరీక్షల నియంత్రణ అధికారి సతీష్ కుమార్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బొజ్జల బృందమ్మ జన్మదిన వేడుక.

బొజ్జల బృందమ్మ,బొజ్జల రిషీతారెడ్డిలు హాజరయ్యారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ 73వ సంవత్సరం సందర్భంగా ఈరోజు పట్టణంలో తన అభిమానులు అన్నదాన కార్యక్రమం చేపట్టడం అనాధలు అభాగ్యులకు ఆకలి తీర్చే ప్రక్రియ అని కొనియాడారు. స్వర్గీయ గోపాలకృష్ణారెడ్డి పాలనను సుధీర్ రెడ్డి శాసనసభ్యుడిగా ఎన్నికై సంవత్సరం కాలంఅయినసందర్భంలో తన తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఎక్కడ రాజీ పడని విధంగా అభివృద్దే ప్రథమ ధ్యేయంగా ముందుకెళ్తూ తండ్రికి తగ్గ తనయుడిగా పేరు తెచ్చుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గడిపూడి విజయ్ కుమార్, కంటా రమేష్, కన్నలి ప్రతాప్ రెడ్డి, వాకచర్ల గుర్రప్ప శెట్టి, బాలు ఢిల్లీ బాబు,మల్లీశ్వరమ్మ,సుమతి,పరుచూరి వివేక్ గౌడ్, కోరా రాకేష్, శ్రీనివాసులు రెడ్డి, డివి నారాయణ, కోట్టే అనిల్, ఆర్ముగం, మొద్దు రాజేష్, మొద్దు సురేష్,మొద్దు లోకేష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి సేవలో సంస్కరణలపై టీటీడీ ఈవో సమీక్ష



తిరుమల, జూలై 11,మనం న్యూస్:శ్రీవారి సేవ స్వచ్ఛంద వ్యవస్థలో తీసుకురానున్న సంస్కరణలపై టీటీడీ ఈవో జే.శ్యామలరావు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి తిరుమలలోని అన్నమయ్య భవన్ లో శుక్రవారం సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా త్వరలో ప్రారంభించనున్న ప్రొఫెషనల్ శ్రీవారి సేవ, ఎన్ఆర్ఐ సేవ, గ్రూప్ సూపర్వైజర్ల సేవల కార్యాచరణ పురోగతి గురించి సుదీర్ఘ%శీ%గా చర్చించారు.ఐఐఎం-అహ్మదాబాద్ బృందంచే గ్రూప్ సూపర్వైజర్లకు శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించాలని ఈఓ ఈ సందర్భంగా సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌ.శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శ్రీవారి సేవను మరింత ఉన్నతంగా తీర్చి దిద్దేందుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా %ఱ% డిపార్ట్మెంట్ పవర్ పాయింట్ ద్వారా గ్రూప్ సూపెర్వైసర్ కొరకు రూపొందించిన అప్లికేషన్ ను చూపించారు. అదే విధంగా ఎన్ఆర్ఐ సేవ, %ూతీశీటవంంఱశీఅ్శ్ర% సేవలను కూడా త్వరిత గతిన ప్రారంభించాలని, %చీ=×% సేవలను విస్తరించేందుకు %ూూాచీ=ు% సంస్థతో సంప్రదింపులు చేయాలని శ్రీవారి సేవ అధికారులను ఈఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ పోర్ట్ మరియు %ఱ% జీఎం శేషారెడ్డి, సీపీఆర్వో డా. టీ.రవి, అశ్వినీ ఆసుపత్రి సివిల్ సర్జన్ డాక్టర్. కుసుమ కుమారి, పి ఆర్ ఓ కుమారి. నీలిమ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తిరుమలలో అభివృద్ధి పనుల పురోగతిపై టీటీడీ ఈవో విభాగాల వారిగా సమీక్ష



తిరుమల, జూలై 11,మనం న్యూస్:తిరుమలలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై విభాగాలవారిగా అధికారులతో టీటీడీ ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి తిరుమలలోని అన్నమయ్య భవన్ లో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తిరుపతిలో ఎస్ఎస్డీ కౌంటర్ల నిర్వహణ, అన్నప్రసాదం విభాగం ఆధునీకరణ, పరకామణి నిర్వహణ, పారిశుద్ధ్యం, టాస్క్ ఫోర్స్ బృందాల ద్వారా బాలాజీ నగర్ గృహాల పరిశీలన, కాలిబాట మార్గాలలోని దుకాణాల తనిఖీలు, యాత్రికుల వసతి సముదాయాల్లో కేంద్రీకృత లాకర్ కేటాయింపు వ్యవస్థ, ఎఫ్ఎంఎస్ మొబైల్ యాప్ వినియోగం, తిరుమలలో ల్యాండ్స్కేప్ సర్వే, కొత్తగా రూపొందిస్తున్న కాటేజ్ డొనేషన్ పాలసీ, సీఆర్వో పునర్నిర్మాణం వంటి అంశాలపై వివరంగా చర్చించారు.భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు నిర్దేశిత సమయంలోపు తమకు కేటాయించిన పనులను పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీ కృష్ణ (వర్చువల్ గా హాజరవ్వగా), డీఎఫ్వో ఫణి కుమార్ నాయుడు, సిఈ సత్య నారాయణ, ట్రాన్స్ పోర్ట్ అండ్ ఐటీ జీఎం శేషారెడ్డి, ఎస్టేట్ ఆఫీసర్ వేంకటేశ్వర్లు, టౌన్ ప్లానింగ్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ అధికారి రాముడు, డిప్యూటీ ఈవోలు భాస్కర్,సోమన్నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# స్విమ్స్ లో చనిపోయిన తల్లి నేత్రలు దానం - కందారపు కుటుంబ సభ్యులు



తిరుపతి జూలై 11 మనం న్యూస్ : ఎస్వీ వైద్య కళాశాల, స్విమ్స్ ఆసుపత్రి లో కందారపు. రాజమ్మ అనారోగ్యం తో చికిత్స పొందుతూ మరణించారు, చనిపోయిన కందారపు .రాజమ్మ సుమారు 80 సంవత్సరాలు , యశోద నగర్, తిరుపతి ప్రాంతానికి చెందిన వ్యక్తి. స్విమ్స్ ఆస్పత్రి లో చికిత్స పొందుతూ చనిపోవడం జరిగింది. ఆమె కుమారులు కందారపు .మురళి, కందారపు .సురేంద్ర తన తల్లి నేత్రాలను దానం చేయడానికి ముందుకు రావడం జరిగినది.రుయా కంటి విభాగము విభాగాధిపతి డాక్టర్. చలపతి రెడ్డి అధ్వర్యంలో నేత్రాలను సేకరించి నేత్ర విభాగ, నేత్ర నిధి బ్యాంకులో డిపాజిట్ చేయడం జరిగినది .నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులు, చనిపోయిన వ్యక్తి కుమారులు సమ్మతితో ఆమై నేత్ర లు తీసుకోవడం జరిగినది. వెంటనే నేత్ర విభాగ టెక్నీషియన్ ఎస్ .రమేష్, నేత్రాలను సేకరించి, నేత్ర బ్యాంకులో భద్రపరచడం జరిగినది. తన తదనంతరం అవయవ దానాలకు, నేత్ర దానాలకు , ముందుకు రావడం,కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో నేత్రాలను సేకరించడం జరుగుతున్నది, అని నేత్ర విభాగాధిపతి డాక్టర్ చలపతి రెడ్డి తెలిపారు. రుయా ఆసుపత్రి అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు సూపరిటెండెంట్ డాక్టర్ జే. రాధా , మాట్లాడుతూ.వారి కుటుంబ సభ్యులు, ఈ విధంగా ప్రభుత్వ వైద్యశాలలకు నేత్రాలు, అవయవాలు దానం చేయడం వలన పేద రోగులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు ఈ అవయవాలను వారికి ఉచితముగా అమర్చడానికి ఇలాంటి అవయవ దానాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. పుర ప్రజలు ఎవరైనా నేత్ర దానం చేయాలంటే ఈ క్రిందిఫోను నెంబర్ కు సంప్రదించవచ్చును.

సెల్ నెంబర్: 8500880126, ఈ కార్యక్రమంలో ఎల్.వి ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ఎస్.రమేష్,మరియు ఎస్ వి వైద్య కళాశాల పి.ఆర్.ఓ.

# స్విమ్స్ ఆధ్వర్యంలో పెళ్లకూరు, చెంబేడులో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్






టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో శుక్రవారం పెళ్లకూరు మండల కేంద్రంలోని పిహెచ్ సి, చెంబేడులోని పిహెచ్ సిలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.

పింక్ బస్ క్యాంపులు జరిగే పిహెచ్సీలు

జులై 14న దొరవారిసత్రం, తొగరముడి. జులై 15న గొట్టిప్రోలు, పేర్నాడు. జులై 17న తడ, రామాపురం. జులై 18న మల్లాం, ఈశ్వరవాక. స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో పెళ్లకూరు వైద్యాధికారులు డాక్టర్ సుజాత, డాక్టర్ జితేంద్ర, చెంబేడు వైద్యాధికారి డాక్టర్ చంద్రమోహన్, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ హరిత, ఏఎన్ఎం నాగూరమ్మ, ఎంఎల్ హెచ్ పిలు, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మఠం భూముల్లో ఆక్రమ నిర్మాణాలకు చేపడితే కఠిన చర్యలు తప్పవు



తిరుపతి కలెక్టరేట్, జూలై 11 మనం (న్యూస్) శుక్రవారం వివాదంలో ఉన్న తిరుపతి డివిజన్ పరిధి లోని తిరుపతి రూరల్, అర్బన్ మండలాలలో విస్తరించి ఉన్న సర్వే నంబర్145, 147లు హంథీరాంజి మఠం, పరకాల మఠం భూములను తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్, జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు సంబంధిత తహసిల్దార్ తో కలిసి పరిశీలించారు. ఈ భూములు వివాదానికి సంబంధించి హైకోర్టు స్టేటస్ కో విధించడం జరిగింది. ఈ స్టేటస్ కో ను ఉల్లంఘించి పరకాల మఠం ద్వారా పొందిన నరసింహారెడ్డి అతని తరపు మనుషులు కోర్టు ధిక్కారానికి పాల్పడి కోర్టు ఉత్తర్వులు పరిగణలోకి తీసుకోకుండా సదరు స్థలంలో నిర్మాణాలు చేస్తున్నారని సమాచారం అందుకున్న ఎండోమెంట్ ఈవో బాపిరెడ్డి, తిరుపతి రెవిన్యూ డివిజన్ అధికారి, తహసిల్దార్ రామాంజనేయులు నాయక్ అలాగే చంద్రగిరి డిఎస్పి ప్రసాద్, సిఐ ఎంఆర్ పల్లి సదరు స్థలాన్ని పరిశీలించి కోర్టు స్టేటస్ కో వచ్చినప్పటికీ అందులో నిర్మాణాలు చేస్తున్నటువంటి నరసింహారెడ్డి తరపు మనుషలను పిలిపించి నిర్మాణాలు చేయరాదని సూచించారు. ఎవరైనా కూడా కోర్టు ఉత్తర్వులను ధిక్కరించి నిర్మాణాలు చేపడితే వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోబడునని తెలిపారు. అవిలాలలో ఆక్రమణకు గురైన కాలవ పొరంబోకును తొలగించడం కోసం వెళ్లినప్పుడు సేతు మాధవ్ అనే వ్యక్తి ఇతరులు కలిసి తాసిల్దార్ ను అడ్డుకోవడం జరిగిందని అన్నారు. 147 సర్వే నంబర్స్ సంబంధించిన భూమి ఇది అని, 146 కాదని వాదించడం జరిగిందని ఈ సందర్భంగా ఇది ప్రభుత్వ భూమి సుప్రీంకోర్టు సూచన మేరకు వాటర్ బాడీ కాబట్టి ఇందులో ఆక్రమణలు సహించమని చెప్పారు. ఈ సందర్భంగా ఎండోమెంట్ డిపార్ట్మెంట్ వారు ఎండోమెంట్ భూముల సంబంధించి రెవెన్యూ కాలువ పొరంబోకు ఆక్రమణకు సంబంధించిన రెవెన్యూ వారు సదరూ సేతుమాధవ్, ఇతరులను హెచ్చరించడం జరిగింది, ఈ సందర్భంగా కోర్టు దిక్కారానికి ఎవరైనా పాల్పడితే వారిని ఉపేక్షించేది లేదు వారి పైన కేసులు పెట్టడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది. హైకోర్టు వారు స్టేటస్ కో విధించినప్పటికీ మఠం భూములను ఆక్రమించడం, నిర్మాణాలు చేయడం వల్ల వారిని హెచ్చరించి ఆక్రమణకు పాల్పడద్దని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న టమేటా వ్యాను

### హెరిటేజ్ ఉద్యోగి మహబూబ్ బాషా మృతి.



చంద్రగిరి: చంద్రగిరి మండలం కళ్యాణి ధాం సమీపంలో ద్విచక్ర వాహనాన్ని టమోట వ్యాన్ ఢీకొనడంతో హెరిటేజ్ పాల సేకరణ విభాగంలో పనిచేస్తున్న సూపర్ వైజర్ మహబూబ్ భాష (59)అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. కొద్ది నెలలలో పదవీ విరమణ చేయబోతున్న బాకరాపేటలో కాపురం ఉంటూ కాశి పెంట్ల హెరిటేజ్ డైరీ లో పాల సేకరణ విభాగంలో మేనేజర్ గా పనిచేస్తున్న మహబూబ్ భాష తన విధులను ముగించుకొని ద్విచక్ర వాహనంలో కాశిపెంట్ల నుండి స్వగ్రామం బాకరాపేటకు బయలుదేరాడు. మార్గమధ్యమం భాకరాపేట ఘాట్ కళ్యాణి ధాం సమీపంలో భాకరాపేట నుండి తిరుపతి వైపు వస్తున్న టమేటా వ్యాను అతివేగంగా వచ్చి మహబూబ్ భాష ద్విచక్ర వాహనాన్ని ఢీకొటగా ద్విచక్ర వాహనం, టమేటా ట్రేలు భాషాపై పడి తీవ్ర గాయాలయ్యి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎస్ఐ అనిత సిబ్బందితో సంఘటన స్థలం చేరుకుని శవపరీక్ష నిమిత్తం మృతదేహాన్ని తిరుపతి వైద్య కళాశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. డైరీలో అందరితో పాటు సౌమ్య వ్యవహరిస్తూ స్వగ్రామంలో కూడా మంచి పేరు తెలుసుకున్న మహబూబ్ భాష మరణం వార్త విని ఇటు సహ ఉద్యోగులు, స్థానికుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా మహబూబ్ బాషా కు భార్య, ఇద్దరు కుమారులు సంతానం. కుటుంబ ప్రధాన సంపాదనాపరుడు చనిపోవడంతో ఆ కుటుంబం వీధిన పడింది. ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి మహబూబ్ భాష కుటుంబాన్ని ఆదుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

# తిరుమలలో అన్యమత ఉద్యోగస్తులను తొలగించాలి



తిరుమల, జూలై 11,మనం న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానంలో 1000 మంది అన్యమత ఉద్యోగులు ఉన్నారని.. వారిని వెంటనే తొలగించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.తన పుట్టిన రోజు సందర్బంగా శుక్రవారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ%ూ% ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీవారిని కోరుకున్నట్లు బండి సంజయ్ తెలిపారు. ప్రశాంత వాతావరణంలో జీవించాలి, దేశం కోసం, సనాతన ధర్మ రక్షణ కోసం కలిసికట్టుగా ఉంటూ చేదోడు వాదోడుగా ఉండాలి. శక్తివంతమైన భారత్ నిర్మాణం కోసం, దేశాభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేస్తున్న ప్రధాని మోదీ కి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించేలా శక్తి సామర్థ్యాలు కల్పించాలని స్వామి వారిని వేడుకున్నానని తెలిపారు.

ఓటు బ్యాంక్ రాజకీయాలకు టీటీడీని వాడుకోవద్దంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ రిక్వెస్ట్ చేశారు. మసీదులు, చర్చిల్లో బొట్టుపెట్టుకునే హిందువులకు ఉద్యోగాలిస్తారా?అని ప్రశ్నించారు. ప్రభుత్వాలు, పాలకులు మారినా ఆ అనవాయితీని ఎందుకు కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే వాళ్లను ఉద్యోగాలనుండి తొలగించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. హిందువుల ఆస్తి తిరుమల. విదేశీయులు, అన్యమతస్తులు స్వామివారిని దర్శించుకోవాలంటే డిక్లరేషన్ తప్పనిసరి అన్నారు. దురదృష్ణకర మేమిటంటే టీటీడీలో వెయ్యి మందికిపైగా ఇతర మతస్తులు ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. వారికి హిందు మతంపై, దేవుడిపై నమ్మకం లేదని . అట్లాంటోళ్లకు ఉద్యోగాలివ్వమేంటి? వాళ్లను కొనసాగించడమేంటి? అని టిటిడి అధికారులను ప్రశ్నించారు. ఇట్లాంటి పద్ధతి మంచిది కాదని, ఇతర మతస్తులు టీటీడీలో పనిచేస్తున్నందున ఆచార వ్యవహారాల్లో తేడా వస్తోందని అన్నారు.. స్వామివారిపై నమ్మకంలేని వ్యక్తులకు జీతాలిచ్చి ఎందుకు పోషిస్తున్నారని నిలదీశారు.తెలుగు రాష్ట్రాల్లో ధూప దీప నైవేద్యాలకు నోచుకోని ఆలయాలతోపాటు పురాతన ఆలయాలను టీటీడీ అభివృద్ధి చేయాలని సూచించారు. శ్రీవారి సేవలో నిజమైన భక్తి, నిబద్ధతతో పనిచేసే వారికే అవకాశం కల్పించాలంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు.

# ప్రతిష్టాత్మకంగా సామాజిక అభివృద్ధికి ముందడుగు వేసిన కలెక్టర్

**5 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్న జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**





తిరుపతి కలెక్టరేట్, జూలై 11 (మనం న్యూస్) రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పి-4 (పీపుల్స్, పార్టిసిేఎషన్, ఫర్ ప్రోగ్రెస్స%డ% ప్రాస్పెరిటీ) కార్యక్రమం కింద, తిరుపతి జిల్లాలో సామాజిక అభివృద్ధికి దోహదం ేడే విధంగా జిల్లాలో అందరికీ ఆదర్శ ప్రాయంగా మొదటగా 5 బంగారు కుటుంబాలను దత్తతగా తీసుకొని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తన బాధ్యతను చాటారు. ఈ సందర్భంగా శుక్రవారం కలెక్టర్ తిరుపతి రూరల్ మండలం, తిరుచానూరు సమీపంలో గల నక్కల కాలనీకి చెందిన నాలుగు కుటుంబాలను, దామినేడుకు చెందిన 1 కుటుంభాన్ని మొత్తం 5 కుటుంబాలను దత్తత తీసుకున్నారు. ఆ కుటుంబ సభ్యులు అందరూ కలిసి కలెక్టర్ కి కృతజ్ఞత భావంతో ధన్యవాదాలు తెలిపారు.

1. ఎస్. సావిత్రమ్మ, ఏలుమలై కుటుంబం2. వేదవల్లి, విజయశాంతి, విష్ణు అనిత, గంగోత్రి, బాబు కుటుంబం 3. అంబికా, నందు, వీరభద్ర, చిన్నతంబి కుటుంబం 4. బలరాం, అనిత, కర్ప స్వామి, గాంధీ, శాంతి కుటుంబం

5.దామినేడుకు చెందిన విజయశాంతి, బాబు, ధనుష్, యోగి కుటుంబలను కలెక్టర్ దత్తత తీసుకోవడం ద్వారా, వారి ఆర్థిక స్థితిగతులు మెరుగుపడేందుకు, ఆరోగ్యం, విద్య, ఉపాధి అవకాశాలలో పునాదులు ఏర్పడేందుకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కుటుంబాల సంక్షేమం కోసం వ్యక్తిగతంగానే కాకుండా, జిల్లాలోని వివిధ సంక్షేమ శాఖల సహకారంతో కూడిన సమన్వయంతో సహాయాన్ని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లాలోని అధికారులకు ప్రజా ప్రతినిధులకు, సమాజసేవకులకు స్ఫూర్తిగా నిలుస్తుందని, ప్రతి వ్యక్తి సామాజిక బాధ్యతగా ఒక బంగారు కుటుంబాన్ని దత్తత తీసుకుంటే గ్రామీణాభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా యంత్రాంగం ప్రజలతో నేరుగా అనుసంధానం సాధించి, అభివృద్ధిని క్రియాశీలంగా అమలు చేయడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ అన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే సూపరిపాలన :మునిరజా నాయుడు





ఈ రోజు జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు తొట్టంబేడు మండలం లోని చిట్టతూరు హరిజనవాడ, అరుంధతి వాడ, లక్ష్మి పురం, గణపతి కాలనీ గ్రామములో , సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకొని అధికారులకు తెలియజేసిన మండల నాయకులు.అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఎంత మేరకు ప్రభుత్వ కార్యక్రమాలు అందుతున్నాయి ప్రజల నుంచి స్పందన లభించింది,ముఖ్యంగా తల్లికి వందనం ఎన్టీఆర్ భరోసా గ్యాస్ సబ్సిడీ మీద ప్రజలు కుటుంబాలు హర్షాతి రేఖలు వ్యక్తం చేశారు

ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు రావిళ్ళ మునిరాజు నాయుడు,వెంకట చలం,ముని రత్నం,యూనిట్ బాలాజీ రెడ్డి,ప్రతాప్, శివ కుమార్ రెడ్డి, మణి, వెంకటయ్య, బాబు రెడ్డి, ముని చంద్రారెడ్డి, బత్తయ్య, వెంకట రత్నం, వెంకట రమణ, బొజ్జయ్య, వంశీ, రమేష్,మునిరజా,లెక్కల మురళి నాయుడు గారు, రామా నాయుడు, రాజేంద్ర, సుశేఖర్,చలపతి,సచివాలయం సిబ్బంది మరియు అధికారులు తదితరులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసినం

## నా ప్రాణం ఉన్నంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే
# కొనసాగుతా... కటిక పల్లి సర్పంచ్ మార్కొండయ్య...




ఎస్ఆర్ పురం జూలై 11 మనం న్యూస్... ఎస్ఆర్ పురం మండలంలోని ప్రెస్ క్లబ్ మీడియా సమావేశం తో మాట్లాడుతూ..నా ప్రాణం ఉన్నంతవరకు వైఎస్ఆర్సిపి పార్టీలోనే కొనసాగుతా అని.. కొంతమంది నాపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని..ఎన్ని అసత్య ఆరోపణలు చేసిన నాలో తుది శ్వాస ఉన్నంతవరకు వైఎస్ఆర్సిపి పార్టీలోనే కొనసాగుతాయని కటికపల్లి సర్పంచ్ మార్కొండయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురువారం గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్, చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు కటికపల్లి పంచాయతీలో సుపరిపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నా ఇంటి వద్దకు వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ థామస్, చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావును స్థానిక సర్పంచ్ గా నేను మర్యాదపూర్వకంగా కలిసి, సాలువుతో సన్మానించడం కానీ కొంతమంది వ్యక్తులు తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.తనకు రాజకీయ బిక్ష పెట్టిన మాజీ మంత్రివర్యులు డిప్యూటీ సీఎం నారాయణ స్వామి , గంగాధర నెల్లూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కృపా లక్ష్మి, చిత్తూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి విజయానంద రెడ్డి, రుణపడి ఉంటానని అన్నారు. నాలో తుది శ్వాస ఉన్నంతవరకు..జగనన్నను సీఎం చేయడం కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ థామస్, చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావును కోరాను అని అన్నారు.వీటిని జీర్ణించుకోలేని కొంతమంది వ్యక్తులు తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ..కటికపల్లి పంచాయితీ గ్రామాల్లో వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతానికి కృషిచేసి గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో ఇంచార్జ్ కృపాలక్ష్మిని భారీ మెజారిటీతో గెలిపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా క్రియాశీలక కార్యదర్శి కుప్పయ్య, నియోజకవర్గం నాయకుడు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం, సుపరిపాలన అంటూ మళ్ళీ మోసగించడానికి వస్తున్నారు...

**ప్రజలు వాస్తవాలను గ్రహించాలి**

**మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ సూచన**

**బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ మదనపల్లె నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం**

**ముఖ్య అతిధులుగా జిల్లా అధ్యక్షుడు అమరనాథ్ రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు, తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకానాథ్ రెడ్డి, సుగవాసి సుబ్రహ్మణ్యం**





మదనపల్లి, జూలై 11, మనం న్యూస్.కూటమి ప్రభుత్వం పాలన గాలికి వదిలేసిందని, ఇచ్చిన హామీలు విస్మరించి గెలిపించిన ప్రజలకు చేసి, మళ్ళీ ధగా చేయడానికి ఇది మంచి ప్రభుత్వం అంటూ వస్తున్నారు, తస్మాత్ జాగ్రత్త అంటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మదనపల్లె సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ సూచించారు. బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ పేరుతో చంద్రబాబు మేనిఫెస్టోను ప్రజలకు గుర్తుకు చేస్తూ నిర్వహించన మదనపల్లె నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం నిస్సార్ అహమ్మద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిలుగా తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకానాథ్ రెడ్డి, సుగవాసి సుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథరెడ్డి, కడప మేయర్ సురేశ్ బాబు, రాష్ట్ర కార్యదర్శి అనీషా రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్, మనుజా రెడ్డి, ఎపి ఎండిసి మాజీ చైర్ పర్సన్ షమీమ్ అస్లాం హాజరైనారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయలేదు కానీ సుపరిపాలన తొలి అడుగు అంటూ ప్రజలను వంచించడానికి మళ్ళీ మీ ఇంటి వద్దకు వస్తున్నారు, జాగ్రత్త అంటూ హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామిలను ప్రజల ముందు వుంచడంలో వైసిపి నాయకులు, కార్యకర్తలదే ముఖ్య పాత్ర అని అన్నారు. కూటమి ప్రభుత్వం పాలన గాలికి వదిలేసిందని, ఇచ్చిన హామీలు విస్మరించి ఐదు కోట్ల మంది ప్రజలకు చేసిన మోసాన్ని ప్రజల ముందు వుంచాలని, స్దానిక సంస్థల ఎన్నికలలో ఒట్లు కోసం వెళ్ళే కూటమి నాయకులను ప్రజలు చీకొట్టడానికి ఇది సరైన కార్యక్రమం అన్నారు. చంద్రబాబునాయుడు 5 కోట్ల మంది ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కి ప్రజలను వెన్నుపోటు పొడిచారని విమర్శలు గుప్పించారు. మంచి ప్రభుత్వం అంటూ ప్రజలను మోసం చేస్తున్నారనే విషయాన్ని ప్రజలు గ్రహించే విధంగా ప్రతి గ్రామంలో సమావేశాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. జగన్మోహన్ రెడ్డి పర్యటన అంటేనే కూటమి ప్రభుత్వం భయపడి పోతుందని, ఆంక్షలు విధించి, అక్రమ కేసులు పెడుతుందని అన్నారు. మామిడి రైతులను ఆదుకోవడాని జగన్మోహన్ రెడ్డి బంగారుపాళ్యం వచ్చినప్పుడు పోలీసుల తీరు కర్ఫ్యూ కంటే దారుణంగా వుందన్నారు. కూటమి పాలనలో మామిడి, టమోటా రైతుల దుస్థితి దారుణంగా ఉందని, ధరలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తోతపూరి మామిడి రకం రోడ్లపక్కన పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ 2.0 లో కార్యకర్తలకు పెద్దపీట వేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో సి. హెచ్. రామచంద్రారెడ్డి, కేశవరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, గెవెన్న, కరుణాకర్ రెడ్డి, కరీముల్లా, లియాకత్ అలీ, నాగరాజ్ రెడ్డి, దండు శేఖర్ రెడ్డి, శారదరెడ్డి రేవతి, నాగమణి, మహేష్ తోపాటు పెద్ద సంఖ్యలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైష్ణవి దేవి ఆలయంలో విశేష పూజలు.







చౌడేపల్లి జూలై 11 మనం న్యూస్: చౌడేపల్లి మండలం పుదీపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో శుక్రవారం ఉదయమే ఆలయ అర్చకురాలు శ్రావణి పంచామృత అభిషేకాలు చేశారు అనంతరం చౌడేపల్లి పుంగనూరు చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఈరోజు ఉభయదారులుగా చారాలకు చెందిన సుధాకర్ రెడ్డి ధర్మపత్ని స్రవంతిగా వ్యవహరించారు

## అన్నదాత-సుఖీభవ' జాబితాలు సిద్ధం




చౌడేపల్లి జూలై 11 మనం న్యూస్: అన్నదాత-సుఖీభవ పథకానికి అర్హులైన రైతుల జాబితాలు సిద్ధమయ్యాయని మండల వ్యవసాయ అధికారి మోహన్ కుమార్ తెలిపారు రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచామన్నారు ఆధార్ నంబరు ద్వారా 'నో యువర్ స్టేటస్'లో నకలు తీసుకోవచ్చు అన్నారు అలాగే 'మన మిత్ర వాట్సాప్' ద్వారా లబ్ధిదారులు వివరాలను తెలుసుకునే వెసులుబాటు కల్పించారన్నారు జాబితాలో పేరు లేని అర్హులైన రైతులు రైతుసేవా కేంద్రంలో ఆధార్, భూమి వివరాలతో తగిన ధ్రువప త్రాలు సమర్పించి, గ్రీవెన్స్ మాడ్యూల్లో నమోదు చేసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి మోహన్ కుమార్ తెలిపారు.

## అంగన్‌వాడీ పిల్లల అభివృద్ధికి నవచేతన, ఆధారశిల పుస్తకాలు విడుదల



తిరుపతి కలెక్టరేట్, జూలై 11 (మనం న్యూస్) గుంటూరు జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 0-6 సంవత్సరాల బాలల ప్రాథమిక విద్యా అభివృద్ధి కోసం రూపొందించిన పుస్తకాల సమాహారాన్ని తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్.వసంతాబాయి సమక్షంలో కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలు ముఖ్యమైన విద్యా పాఠ్య పుస్తకాలను విడుదల చేశారు. 0-3 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు నవచేతన కరదీపిక. 3-6 సంవత్సరాల పిల్లల సంరక్షణ, విద్యా అభివృద్ధి కోసం ఆధారశిల. 3సం. పై వయస్సు పిల్లల కోసం పిపి1, 4 పుస్తకాలు. 4సం. పైన వయస్సు పిల్లల కోసం పిపి2, 4 పుస్తకాలు రూపొందించారు. ఈ పుస్తకాల ద్వారా అంగన్‌వాడీ కార్యకర్తలు పిల్లలలో ఆట, పాట, కథల ద్వారా భాష, గణితం, ఇతర మౌలిక నైపుణ్యాల అభివృద్ధి కోసం ప్రతిరోజూ పాఠ్య కార్యకలాపాలు నిర్వహించనున్నారు. ఇది చిన్నారుల సమగ్ర అభివృద్ధికి దోహదం చేస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## పాము కాటుతో వ్యక్తి కి అస్వస్థత



చౌడేపల్లి జూలై 11 మనం న్యూస్: చౌడేపల్లి మండలం 29 ఏ చింతమాకులపల్లి పంచాయితీ పి. ఎల్ కొత్తూరు గ్రామంలో కాపురం ఉంటున్న సీతప్ప కుమారుడు వెంకటరమణ (57)మామిడి తోపు కు కాపలా కాస్తున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం మామిడి తోటలో పని చేస్తుండగా విష సర్పం కాటు వేసింది స్థానికులు హుటా హుటిన పుంగనూరు ఏరియా ఆసుపత్రి కి తరలించారు.

## స్మశానానికి దారేట్టు వెళ్లాలి..
### గుత్తి వారి పల్లి హరిజనవాడలో ఉద్రిక్తత....



రేణిగుంట: జూలై 12, మనం న్యూస్ ప్రతినిధి: మూడు కుటుంబాల స్వార్థం కోసం గ్రామకంఠమైన రాజ బాటను (కాలిబాటను)ఆక్రమించి, అటు రాకపోకలకు అంతరాయం కలిగిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్న వైనం, శుక్రవారం గుత్తి వారి పల్లి హరిజనవాడలో చోటు చేసుకుంది..80 సంవత్సరాలుగా గ్రామంలో ఎవరైనా చనిపోతే కాలిబాట గుండా వెళ్లి స్మశానంలో అంత్యక్రియలు నిర్వహించే వారమని స్థానిక దళితులు వాపోయారు. గ్రామంలో దేవుడు ఊరేగింపు రావాలన్నా ఈ దారి గుండానే సాగేదని, అయితే మూడు కుటుంబాలు తమ స్వార్థం కోసం కాలిబాటకు గతంలో ప్రహరీ నిర్మించారని, దానిని అడ్డుకున్న గ్రామస్తులపై రేణిగుంట అర్బన్ పోలీస్ స్టేషన్ లో తప్పుడు ఫిర్యాదు చేశారని, ఆడవాళ్లపై సభ్యంగా ప్రవర్తించారని మా పిల్లలపై కేసులు నమోదు చేశారని ఈ సందర్భంగా దళితవాడ గ్రామస్తులు ఆరోపించారు. పది రోజుల క్రితమే మూడు కుటుంబాలకు రెవెన్యూ శాఖ వారు నోటీసులు కూడా జారీ చేశారని అందులో భాగంగా దారికి అడ్డంగా నిర్మించిన గోడను తొలగించేందుకు వచ్చిన రెవిన్యూ శాఖ వారిపై అసభ్య పదజాలంతో ప్రవర్తించారని అన్నారు. గతంలో ఉన్న కాలిబాటను యధాతధంగా కొనసాగించేంత వరకు మేము పోరాటం చేస్తామని, దళిత మహిళలు హెచ్చరించారు.అంతేకాకుండా జిల్లా కలెక్టర్ ను కలిసి ఫిర్యాదు చేస్తామని కూడా అన్నారు.

## ఘనంగా పాదిరిగుప్పం యూత్ లీడర్ వనెంబడు మనోజ్ కుమార్ కు జన్మదిన వేడుకలు..



ఎస్ఆర్ పురం జూలై 11 మనం న్యూస్...కార్వేటి నగరం మండలంలోని పాదిరిగుప్పం గ్రామం లోని శుక్రవారం సాయంత్రం ఘనంగా యూత్ లీడర్ వానంబడు మనోజ్ కుమార్ కి జన్మదిన వేడుకలు ఈ సందర్భంగా యూత్ లీడర్ కి అంగరంగ వైభవంగా నిర్వహించిన జీవన్ కుమార్ ఆధ్వర్యంలో బాణ వేడుకలతో టపాకాయలు పేల్చి కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసుకున్నారు, అనంతరం యూత్ లీడర్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామీణ యువతకు ప్రోత్సాహానికి అన్ని విధాలుగా తోడుంటానని భరోసా ఇచ్చారు, ఈ కార్యక్రమంలోని ఏపీఎస్పీడీసీఎల్ సురేంద్రబాబు, జీవన్ కుమార్, బన్నీ, రూపేష్, సూర్య, మౌళి, విష్ణు,తిరులోక్, రాము,కోక్కి కుమార్, టిడిపి రాజు, డాక్టర్ మనాటీ మనోజ్, తదితర యువకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి తో కలసి శ్రీనివాసుని దర్శించుకున్న కోలా.



శ్రీకాళహస్తి, జులై 11,మనం న్యూస్. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తో కలసి బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ శ్రీనివాసుని దర్శించుకున్నారు. శుక్రవారం తిరుమల పర్యటనకు విచ్చేసిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తో కలిసి కలియుగ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని తదనంతరం తిరుపతి హోటల్ లోటస్ పాండ్ లో పార్టీ జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి,తిరుమల తిరుపతి దేవస్థానంబోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలతో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

## సాయి నామస్మరణలతో మార్మోగిన సోమల



సోమల జూలై11 మనం న్యూస్: సోమల పుర వీధులు షిరిడీ సాయి బాబా నామస్మరణలతో మార్మోగాయి. గురు పౌర్ణమి పురస్కరించుకొని గురువారం రాత్రి శిరిడి సాయిబాబాను ప్రత్యేకంగా అలంకరించిన పూల పల్లకిలో ఉంచి సోమల పురవీధులలో ఊరేగించారు. ఈ సందర్భంగా మంగళ వాయిద్యాలు పిల్లన గ్రోవి నృత్యాలు ఏర్పాటు చేశారు. ఊరేగింపు నందు సోమల ప్రజలు ప్రతి ఇంట శిరిడి సాయినాధునికి కర్పూర హారతులు సమర్పించి టెంకాయలు కొట్టారు. ఆలయ అభివృద్ధి కమిటీ చే భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం....

**ఈ ఈ రెడ్డప్ప**

చంద్రగిరి జూలై 11 మనం న్యూస్ : చంద్రగిరి మరియు తిరుపతి రూరల్ మండల పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం-మరమత్తులు నిర్వహణ మెరుగుదలకు చర్యలు ఈఈ ఎం చిన్న రెడ్డప్ప తెలిపారు. శనివారం విద్యుత్ సరఫరాలో తలెత్తే సమస్యల పరిష్కారం నిమిత్తం శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు ఈ అసౌకర్యాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## ద్విచక్ర వాహనదారుడి మృతికి కారణమైన నిందితుడికి జైలు శిక్ష



రామసముద్రం, జులై 11 మనం న్యూస్:ద్విచక్ర వాహన దారుడి మృతికి కారణమైన నిందితుడికి మదనపల్లి ఏడిజె కోర్టు జైలు శిక్ష విధించింది. రామసముద్రం ఎస్సై రమేష్ బాబు కథనం మేరకు, పుంగనూరు ఏటవాకిలికి చెందిన చెంగారెడ్డి(52) రామసముద్రం లోని ఓబులు నాయునిపల్లె బస్టాఫ్ వద్ద 2012లో ఆటో తో ద్విచక్ర వాహనాన్ని ఢీకొనగా కౌసర్ మృతి చెందాడు. ఈకేసులో చెంగారెడ్డికి పుంగనూరు కోర్టులో 2018న 6 నెలల జైలు శిక్ష విధించింది. ఆ తీర్పును సవాలు చేస్తూ మదనపల్లి ఏడిజె కోర్టులో నిందితుడు అప్పీలు చేసుకున్నాడు. ఆ తీర్పునే ఖరారు చేస్తూ శుక్రవారం ఏడిజే తీర్పు ఇచ్చారు.

## పేద విద్యార్థి రాము 20 వేలు ఆర్థిక సాయం

**శ్రీ శ్రీనివాస లైన్స్ క్లబ్ సభ్యులు లయన్ శాంతి**




తిరుపతి జూలై 11 మనం న్యూస్ : లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఓ పేద విద్యార్థి రాము ఉన్నత చదువుల కోసం 20000 రూపాయలు శ్రీ శ్రీనివాస లయన్స్ క్లబ్ సభ్యురాలు శాంతి ఆర్థిక సాయం అందజేశారు. తిరుపతి లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఆర్కాడ్ కృష్ణ ప్రసాద్ వేలూరు జగన్నాథం ఆధ్వర్యంలో శ్రీ శ్రీనివాసా లయన్స్ క్లబ్ సభ్యురాలు శాంతి తన పుట్టినరోజు సందర్భంగా ఓ పేద విద్యార్థి ఉన్నత చదువుల కోసం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ వారు మాట్లాడుతూ ఆ భగవంతుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో శాంతి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని అలాగే ప్రతి సంవత్సరం ఇలాంటి పేదవారికి సహాయాన్ని అందించాలని ఆమెకు ఆసక్తిని భగవంతుడు ఇవ్వాలని ఆ విద్యార్థి మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలను నిర్వహించి తను కూడా ఇలాంటి సహాయ సహకారాలు మరి కొంతమందికే అందించాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, వేలూరు జగన్నాథం, శంబోలా హరి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు .

## అమ్మవారి సేవలో మాజీ మంత్రి యనమాల రామకృష్ణుడు



తిరుచానూరు, జూలై 11 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని టిడిపి సీనియర్ నాయకుడు మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి, సూపరింటెండెంట్ రమేష్ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## నేటి నుంచి కలికిరి గ్రామ దేవత శ్రీ ఎల్లమ్మ తల్లి తిరుణాల



కలికిరి జూలై 11 మనం న్యూస్ : కోరి కొలిచిన వారి కొంగు బంగారం మహిమలు గల తల్లి కలికిరి గ్రామ దేవత శ్రీ ఎల్లమ్మ తల్లి తిరుణాల శనివారం నుండి మంగళవారం వరకు నాలుగు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త రెడ్డి వారి అశోక్ రెడ్డి తెలిపారు. 12 వ తేదీ శనివారం రాత్రి జాగరణ, 13 వతేది ఆదివారం సిద్దపూజ, బోణాలు రాత్రి చాందినీ బండ్లు, 14 వ తేదీ సోమవారం లంకాదహనం, పుష్ప పల్లకి, 15 వ తేదీ మంగళవారం పార్వేటోత్సవం, కళ్ళిపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ తిరుణాల కు కలికిరి మండలం ప్రజలే కాకుండా ఇటు తమిళనాడు నుంచి మరియు కర్ణాటక రాష్ట్రాల ప్రజలు సైతం పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకోవడం విశేషం.

# చంద్రబాబుకు ప్రజలే బుద్ధి చెబుతారు

**మోసాల పాలన సాగిస్తున్నారు: సుగవాసి బాల సుబ్రమణ్యం**



కురబలకోట , జూలై 11, మనం న్యూస్ : అబద్దాలు మోసాల చంద్రబాబుకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని జిల్లాలో సీనియర్ నాయకులు, టిడిపి నుండి ఇటీవల వైసీపీలో కొత్తగా చేరిన సుగవాసి బాలసుబ్రమణ్యం విమర్శించారు . అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట, మదనపల్లి, పీలేరులో జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాధరెడ్డి ముఖ్య అతిధిగా బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీపై జరిగిన సమావేశాల్లో ఆయన విశిష్ట అతిథిగా హాజరయ్యారు. వైసీపీ నేతగా తొలిసారిగా వచ్చిన ఆయనను పార్టీ శ్రేణులు చుట్టుముట్టారు. పోటోలు, సెల్ఫీలకు ఎగబడ్డారు. పార్టీ మారి మంచి పని చేశారంటూ ఆయన్ను అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ మా తండ్రి పాలకొండ్రాయుడు టీడీపీ కోసం ఎంతగానో కష్టపడ్డారన్నారు. దశాబ్దాలుగా పార్టీ కోసం పనిచేశారన్నారు. తాను కూడా నమ్మకంగా పనిచేశానన్నారు. అయినా వివిధ రకాలుగా చంద్రబాబు మోసం చేశాడన్నారు. అంతేకాకుండా దారుణంగా అవమానించాడన్నారు. తనను వాడుకుని రాజకీయంగా బలి పశువును చేశాడన్నారు. ఈ పాపం ఊరికే పోదన్నారు. రానున్న కాలం వైసీపీదేనన్నారు. జగన్ సీఎం ఖావడం ఖాయమన్నారు. ప్రజల నుండి జగన్ కు వస్తున్న విశేష ఆదరణే ఇందుకు నిదర్శనమన్నారు. ప్రజలకు మళ్లీ మంచి రోజులు వస్తాయన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయక మరో వైపు అబద్ధాలతో సీఎం అయిన చంద్రబాబు నైజాన్ని గడప గడపకు వెళ్లి పార్టీ శ్రేణులు వివరించాలన్నారు. అన్ని వర్గాల వారిని మోసం చేసిన బాబుకు ప్రజలే తగిన విధంగా బుద్ధి చెబుతారన్నారు.ఏడాది కూటమి పాలనలో ఏ వర్గానికి మేలు జరగలేదన్నారు. చంద్రబాబు నాయుడు పెద్ద మోసగాడన్నారు. బాబు మోసాలకు అనేకమంది బలయ్యారన్నారు. అందులో నేను కూడా ఒకడిని అని గుర్తు చేశారు. అందుకే తెలుగుదేశం పార్టీని వీడి వైయస్ జగన్ సమక్షంలో వైసీపీలో చేరినట్లు తెలిపారు. ఇకనుండి జగన్ అడుగుజాడల్లో నడిచి, చంద్రబాబు నాయుడు వ్యతిరేక విధానాలపై పోరాడుతానన్నారు. జగన్ ప్రభుత్వం పై టీచర్లు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేశారన్నారు. జగన్ ఓటమిలో టీచర్ల పాత్ర కూడా ఉందన్నారు. అయితే చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 నెలలవుతున్న వారికి ఏలాంటి ప్రయోజనం లేదన్నారు. ఇప్పుడు టీచర్లే నిరుత్సాహంగా ఉన్నట్లు పేర్కొన్నారు. వాస్తవానికి వైసిపి అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే ఉపాధ్యాయులకు మేలు జరిగిందన్న విషయాన్ని గుర్తు చేశారు. చంద్రబాబు ప్రభుత్వ మోసాలపై పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో గడపగడపకు వెళ్లి ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు

# ఘనంగా శ్రీ గుడ్ విల్ కంప్యూటర్స్ 7వ వార్షికోత్సవ వేడుకలు




మదనపల్లి జూలై 11 మనం న్యూస్ :మదనపల్లి మండలం, కోళ్ళబైలు పంచాయతీ, అమ్మచెరువు మిట్టనందు గల వెలుగు సంస్థ లో శ్రీ గుడ్ విల్ కంప్యూటర్స్ 7వ వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా శ్రీ గుడ్ విల్ కంప్యూటర్స్ అధినేత అజయ్ గారు, 2వ పట్టణ పోలీస్ స్టేషన్ రైటర్ రామ్మూర్తి , కె . జి. ఎన్. మండి దాదాపీర్ , పటేల్ రోడ్ నందు గల హెల్త్ అండ్ స్మైల్ హాస్పిటల్ %వీణ ఐతీ%. సబిహా షరీఫ్ , %ఐతీ% . నీహా సాహెబ్, %ఐతీ%. గౌతమి, %ఐతీ% . రేచల్ ముఖ్య అతిథులు గా వెలుగు సంస్థకు విచ్చేయగా పిల్లలు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా 2వ పట్టణ పోలీస్ స్టేషన్ రైటర్ రామ్మూర్తి మాట్లాడుతూ శ్రీ గుడ్ విల్ కంప్యూటర్స్ నందు శిక్షణ పొందుతున్న విద్యార్థిని విద్యార్థులకు వెలుగు సంస్థ యొక్క కార్యకలాపాల గురించి మరియు కె. జి. ఎన్. మండి దాదాపీర్ ఎంతో మంది పేదలకు ఉచితంగా కూరగాయలను అందజేస్తున్నారనీ వివరించారు. శ్రీ గుడ్ విల్ కంప్యూటర్స్ అధినేత అజయ్ వారి కుటుంబ సమేతంగా విచ్చేసి, వారి ఇన్స్టిట్యూట్ లో శిక్షణ పొందుతున్న విద్యార్థిని , విద్యార్థులతో కలిసి ఈ వార్షికోత్సవం సందర్భంగా ఉదయం టిఫిన్ , మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశారు. శ్రీ గుడ్ విల్ కంప్యూటర్స్ అధినేత అజయ్ వెలుగు సెక్రటరీ యం . ఉదయ్ మోహన్ రెడ్డి చేసే సేవలను గుర్తించి ఉదయ్ మోహన్ రెడ్డి ని మరియు వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి ని శాలువాలతో సత్కరించి మొమెంటో ను అందజేశారు. అనంతరం శ్రీ గుడ్ విల్ కంప్యూటర్స్ అధినేత అజయ్ ని, %ఐతీ%. సబిహా షరీఫ్ ని , %ఐతీ% . నీహా సాహెబ్ని, %ఐతీ%. గౌతమి, %ఐతీ%. రేచల్ ని, దాదాపీర్ ని వెలుగు సెక్రటరీ యం . ఉదయ్ మోహన్ రెడ్డి , కన్వీనర్ భాగ్యలక్ష్మి మరియు సిబ్బంది శాలువాలతో సత్కరించి మొమెంటో ను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు ప్రిన్సిపాల్ పి . లీనాకుమారి , సోషల్ వర్కర్ యం. గీత, వార్డెన్ స్వీటీ , వెలుగు సిబ్బంది, చిన్నారులు , వృద్ధులు పాల్గొన్నారు.

# ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం..

**చిత్తూరులో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావు**





(చిత్తూరు ,,జూలై11,మనం న్యూస్): ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలోనే అమలు చేసిందని.. మిగిలిన హామీలను త్వరలోనే అమలు చేస్తామని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో 15,16,17,18 వార్డుల పరిధిలో విస్తృతంగా పర్యటించారు. 16వ వార్డు రోసీనగర్ లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తో కలిసి చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ల ప్రసాద్ రావు ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీ మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేనంతగా సామాజిక పింఛన్లను రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం నిధులు అందజేయడం జరిగిందన్నారు. దీపం 2.0 పథకం ద్వారా మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందుతోందన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ నిర్వహించడం జరిగిందన్నారు. ఏడాది కాలంలోనే గ్రామాలు, పట్టణాల్లో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయని.. ఏడాది కూటమి పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. 15 వార్డు పరిధిలో సీబీఎన్ కాలనీ, 17, 18వ వార్డు పరిధిలో నాయి బ్రాహ్మణ కాలనీ, పగడమాను వీధిలో ఎమ్మెల్యే స్థానిక తెలుగుదేశం నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లారు. ఇంటిలోని వారితో ఆప్యాయంగా మాట్లడారు. ఎమ్మెల్యేకు స్థానిక మహిళలు, వృద్ధులు సాదరంగా స్వాగతం పలికి మంగళ హారతులు వచ్చారు. ప్రభుత్వం ద్వారా తమకు అందుతున్న సంక్షేమ పథకాలపై ఎమ్మెల్యే వద్ద సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, నాయకులు కాజూరు బాలాజీ, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, క్లస్టర్, డివిజన్ ఇన్చార్జిలు, బూత్ కమిటీ సభ్యులు, మహిళా కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలోని దేవాదాయ శాఖ భూములను పరిరక్షించాలి

**ఆక్రమణలను గుర్తించి.. తొలగించాలి**

**వన్ బి అడంగల్ లో దేవాలయ పేర్లు రావాలి: డిఆర్ఓ**





(చిత్తూరు, జూలై 11,మనం న్యూస్): జిల్లాలోని దేవాదాయ శాఖ భూములను తప్పనిసరిగా పరిరక్షించాలని డిఆర్ఓ కె మోహన్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం డిఆర్ఓ ఛాంబర్ నందుదేవాలయ భూముల పరిరక్షణపై జిల్లాస్థాయి భూ సంరక్షణ కమిటీ సభ్యులతో డిఆర్ఓ అధ్యక్షతన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ... జిల్లాలో మొత్తంగా 17540 ఎకరాల దేవాలయ భూములు ఉన్నాయన్నారు. ఈ భూములన్నింటినీ కూడా తప్పనిసరిగా సంరక్షించాలన్నారు. ఎక్కడైనా ఆక్రమణకు గురి అయి ఉంటే వెంటనే గుర్తించి వాటిని తొలగించాలని ఆదేశించారు. జిల్లాలో ఆక్రమణ లో గుర్తించిన 1343.17 ఎకరాల భూములలో ఉన్న ఆక్రమణలను తొలగించాలని, ఇందుకు సంబంధించి ఏదేని కోర్టుల్లో కేసులు ఉన్న వాటికి వెంటనే స్టే వెకేషన్ కొరకు కౌంటర్ దాఖలు చేయాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు

జిల్లాలో మొత్తంగా మొత్తంగా ఉన్న 9761 ఎకరాలకు గాను గత సెప్టెంబర్ మాసంలో నిర్వహించిన సమావేశం నాటికి 4866 ఎకరాల భూములు 1బి అడంగల్ నందు దేవాలయ పేర్లు నమోదు కావడం జరిగింది. ప్రస్తుతం 5500 ఎకరాలకు సంబంధించి వన్ బి లో పేర్లు నమోదు కావడం జరిగిందన్నారు. ఇంకను దాదాపు 2200 పైబడిన భూములకు వెంటనే వన్ బి అడంగల్ నందు సంబంధిత దేవాలయ పేర్లు నమోదు చేసేందుకు చర్యలు తీసుకోవాలని రెవిన్యూ శాఖ అధికారులను ఆదేశించారు. ఆలయాల భూములు పరిరక్షించడానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మొదటి సమావేశం నిర్వహించుచున్నామని డిఆర్ఓ తెలిపారు ఈ కమిటీలు సభ్యులుజిల్లా స్థాయి ఇంటర్డిపార్టమెంటల్ కమిటీ సభ్యులు:

1. జిల్లా కలెక్టర్ %-% ఛైర్మన్ 2. జిల్లా పోలీస్ అధికారి %-% సభ్యుడు3. జాయింట్ కలెక్టర్ %-% సభ్యుడు4. జిల్లా ఎండోమెంట్స్ అధికారి / అసిస్టెంట్ కమిషనర్ %-% సభ్య కార్యదర్శి5. జిల్లా రెవెన్యూ అధికారి %-% సభ్యుడు6. సబ్ కలెక్టర్ / %=ఖా -% సభ్యుడు7. మునిసిపల్ కమిషనర్లు %-% సభ్యులు8. జిల్లా పంచాయతీ అధికారి %-% సభ్యుడు9. ఆర్ %డ% బీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ %-% సభ్యుడు10. అసిస్టెంట్ డైరెక్టర్ (ల్యాండ్ రికార్డ్స్) %-% సభ్యుడు11. జిల్లా రిజిస్ట్రార్ %-% సభ్యుడు డిఆర్ఓ మాట్లాడుతూ కొన్నిచోట్ల దేవాలయ భూములను తక్కువ ధరకు వేలంలో లీజుకి ఇస్తున్నట్లు దృష్టికి వచ్చిందన్నారు. సరైన ధరకు వేలం నిర్వహించి భూములను లీజుకు ఇవ్వాలని ఈవో లను ఆదేశించారు. వివాదాస్పద భూములన్నింటిని సర్వే చెయ్యాలని సూచించారు. జాయింట్ సర్వే పెండింగ్ ఉన్న వాటిని ఆయా శాఖలు సమన్వయంతో 30 రోజులు లోపల పూర్తి చేయాలన్నారు. వన్ బి అడంగల్ పేరు మార్పులను 45 రోజులు లోపల చేయాలని రెవిన్యూ శాఖకు సూచించారు. ఆలయానికి ఆదాయం పెంచాలని, ప్రతి దేవాలయం భూమిని వేలంలో లీజుకు ఇవ్వాలన్నారు. భూములను గుర్తించిన పిదప వాటిని లీజుకు ఇవ్వడం ద్వారా దేవాలయ ఆర్థిక స్థితి మెరుగు

మెరుగుపడుతుందని తెలిపారు

ప్రతి నెల సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు

ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ కమిషనర్ చిట్టెమ్మ సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమం...!




చంద్రగిరి జూలై 11 మనం న్యూస్ : చంద్రగిరి రూరల్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్ నందు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యుగంధర్ ఆధ్వర్యంలో, ప్రపంచ జనాభా దినోత్సవం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ 2025 సంవత్సరం ప్రపంచ జనాభా దినోత్సవం యొక్క థీమ్ " న్యాయమైన మరియు ఆశాజనకమైన ప్రపంచంలో వారు కోరుకునే కుటుంబాలను సృష్టించడానికి యువతకు సాధికారత కల్పించడం". అని, యువత ఆరోగ్య సంరక్షణ, విద్య మరియు పునరుత్పత్తి హక్కులను పొందడం ఎంత ముఖ్యమో ఈ థీమ్ నొక్కి చెబుతుందని, ఈ థీమ్ లింగ సమానత్వం మరియు స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని, భవిష్యత్ తరాలు తమ జీవితాల గురించి తెలివైన మరియు గౌరవప్రదమైన నిర్ణయాలు తీసుకునేలా చేయడానికి ఉపకరిస్తుందని తెలిపారు.పై కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్, డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ సౌమ్య ప్రియ, డాక్టర్ రేవతి మరియు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ టాటాబాయి, నర్సింగ్ ట్యూటర్ వాసంతి, సూపరవైజర్లు ప్రమీల, నారాయణరాజు, తులసీరామ్, ఆరోగ్య కార్యకర్తలు సుబ్బలక్ష్మమ్మ, గిరిజ, శశిరేఖ మరియు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## స్విమ్స్ మరియు తిరుమల తిరుపతి దేవస్థానముల వారి
# శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ పి.జి కళాశాల ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) కమ్యూనిటి మెడిసిన్ విభాగం మరియు శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ. కె.జి. కళాశాల, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ వారి ఆధ్వర్యంలో 11.07.2025వ తేది శుక్రవారం ఉదయం 10.00 గం?లకు శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పి.జి. కళాశాల వారి ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవంను నిర్వహించడం జరిగిందని మెడికల్ సూపరింటెండెంట్ డా? రామ్ గారు తెలియజేశారు.

సంచాలకులు మరియు ఉపకులపతి డా౹౹ ఆర్.వి.కుమార్ గారు, శ్రీ మహిళా పి.జి. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి నారాయణమ్మ, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ శ్రీమతి ఉమారాణి, శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా౹౹ ఉషాకళావత్, కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డా౹౹ నాగరాజ్, నోడల్ ఫ్యాకల్టీ ప్రొ? డా? భవాని, గైనకాలజీ అసిస్టెంట్ ప్రొ? డా౹౹ ప్రవళిక సుధారాణి గార్లు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా? ఆర్.వి.కుమార్ గారు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ... ప్రపంచ జనాభా దినోత్సవం 1987న జూలై 11వ తేదీన ప్రారంభం అయిందని, అప్పటి నుండి ప్రతి సంవత్సరం జూలై 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవాన్ని జరుపుకుంటామని, ఇది ప్రపంచ జనాభాలో పెరుగుతున్న సవాళ్లు మరియు ప్రభావాలపై అవగాహన పెంచడానికి ఉద్దేశించిన కార్యక్రమం అని తెలిపారు. అలాగే జనాభా శాతంలో వచ్చిన మార్పులు వాటి కారణాలు మరియు పరిణామాలుపై తీసుకోవాల్సిన చర్యల గురించి కులంకుశంగా వివరించారు.




శ్రీ పద్మావతి మహిళా పి.జి. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా౹ నారాయణమ్మ గారు మాట్లాడుతూ ప్రపంచ జనాభా ఎక్కువ అవడం వలన ఆహార భద్రత, పర్యావరణ ప్రభావాలు, ఆరోగ్య సంరక్షణ నిరక్షరాస్యత వంటివి అధికమవుతాయని అందువలన అందరూ జనాభా నియంత్రించడానికి మరియు ఇతరులకు తెలియజేయాలని తెలిపారు. శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా? ఉషాకళావత్ గారు మాట్లాడుతూ.... జనాభా నియంత్రణలు లింగ సమానత్వం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. కమ్యూనిటీ మెడిసిన్ అసిస్టెంట్ ప్రొ? మరియు నోడల్ ఫ్యాకల్టీ డా? భవాని గారు మాట్లాడుతూ....... ప్రపంచ జనాభా యొక్క థీమ్ “ఒక న్యాయమైన. ఆశాజనకమైన ప్రపంచంలో యువతకు నారు కోరుకున్న కుటుంబాలను సృష్టించే Empowering young people to create the families they want in a fair and hopeful world% అని తెలియజేశారు.

గైనకాలజీ అసోసియోట్ ప్రొ? డా? ప్రవళిక సుధారాణి గారు మాట్లాడుతూ.... మహిళల జీవితంలోని వివిధ ధశలలో పునరుత్పత్తి వ్యవస్థ ముందు వచ్చే మార్పులు, రుతుక్రమ పరిశుభ్రత గర్భం సమయంలో కుటుంబ నియంత్రణ మోనోఫోజ్ దశలలో తీసుకోవాల్సి జాగ్రత్తలు గురించి వివరించారు. అలాగే స్త్రీలలో వచ్చే రొమ్ము ముఖద్వార క్యాన్సర్లు. హెచ్.పి.వి టీకా, స్విమ్స్ అందిస్తున్న సేవలు, పింక బస్, క్యాన్సర్ స్క్రీనింగ్ చికిత్సల గురించి వివరించారు. ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ శ్రీమతి ఉమారాణి గారు మాట్లాడుతూ... మహిళా సాధికారిత యొక్క ప్రాముఖ్యతను వివరించారు. జనాభా నియంత్రణలోఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డా౹౹ నాగరాజ్, ఫ్యాకల్టీ డా? రవిశంకర్, డా౹౹ చంద్రశేఖర్. డా? విశ్వేశ్వరరావు, డా౹౹ ప్రత్యూష, డా౹౹ లలిత్, డా? ఐశ్వర్య డా౹౹ నాగార్జున, డా? అంజన్ కుమార్, పి.జి విద్యార్థులు. వైద్య విద్యార్థులు, శ్రీ మహిళా పి.జి. డిగ్రీ కళాశాల అధ్యాపకులు డా? పద్మజ, విద్యార్థినులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన లో తొలి అడుగుతో ప్రజా సమస్యల పరిష్కారం

**టీడీపీ రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు వాసునూరి చంద్రశేఖర్.**

కలికిరి జూలై 11 మనం న్యూస్ :ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యల ను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించడమే సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని టీడీపీ రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు వాసునూరి చంద్రశేఖర్ పేర్కొన్నారు. కలికిరి మండలం పత్తేగడ గ్రామం కొటాల లో శుక్రవారం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సల్లయ్య,



## టీడీపీ గుండాల దాడిలో గాయపడ్డ..
# వైఎస్ఆర్ సీపీ నేతలకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పరామర్శ..!

**బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పిన మోహిత్‌రెడ్డి**

**అక్రమ కేసులు, అరాచకంతో భయపెట్టలేరని వ్యాఖ్య**

**అండగా ఉంటామని బాధిత కుటుంబాకులకు ఓదార్పు**

చంద్రగిరి జులై 11 మనం న్యూస్:టీడీపీ గూండాల దాడిలో గాయపడిన వైఎస్ఆర్‌సీపీ నేతలకు చంద్రగిరి నియోజక వర్గం వైఎస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పరామర్శించారు. చంద్రగిరి మండలంలోని పనపాకం హరిజన వాడకు చెందిన వైఎస్ఆర్‌సీపీ మండల ఎస్సీసెల్ అధ్యక్షులు అజయ్‌కుమార్,పనపాకం వైఎస్సార్ సిపి యూత్ అధ్యక్షులు సుధర్శన్,నరశింగాపురంకు చెందిన వైఎస్ఆర్‌సీపీ పంచాయతీ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, ముంగిలిపుట్టు సర్పంచ్ భారతి కుటుంబీకులను చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి శుక్రవారం రాత్రి పరామర్శించారు. అనంతరం బాధితులపై టీడీపీ గుండాలు చేసిన దాడిని, అందుకు గల కారణాలను తెలుసుకున్న ఆయన రాజకీయ కక్షలతో భౌతిక దాడులు చేసిన వారికి వడ్డీతో సహా చెల్లించే రోజులు వున్నాయని, అప్పటి వరకు ఓపికతో భరించక తప్పదన్నారు. బాధిత కుటుంబాలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తాను అండగా నిలబడతానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలో కార్యకర్తల నుంచి యాక్టీవ్‌గా పనిచేస్తున్న నాయకులను టార్గెట్ చేసుకుని అక్రమ కేసులు పెట్టి వేదింపులకు పాల్పడుతోందని, అన్నింటినీ ధైర్యంగా ఎదుర్కోక తప్పదు అన్నారు. పార్టీ క్యాడర్‌ను కాపాడు కోవడానికి తాను ఎంత వరకైనా వెళతానని, భవిష్యత్తులో



ఇలాంటివి జరిగితే పెద్ద ఎత్తున ఆందోళనలను ఉధృతం చేస్తామని, ప్రస్తుతం దాడి చేసిన వారిని చట్ట ప్రకారం శిక్షించేంత వరకు పోరాడుతానని హామీ ఇచ్చారు. అంతకు ముందుగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డితో మాట్లాడిన బాధితులు చెవిరెడ్డి కుటుంబాన్ని రాజకీయంగా ఎదుర్కోలేక అక్రమ కేసులతో ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. అన్నింటికీ తాను అండగా ఉంటానని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ పరామర్శలో ఆయా మండలాల పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మరీ ఇంత రాక్షసత్వమా..?**

మామిడి రైతులకు గిట్టుబాటు ధరపై ప్రశ్నించేందుకు ఈనెల 9వ తేదీన బంగారు పాళెం వచ్చిన జగనన్న పర్యటనలో పార్టీ కార్యకర్తలపై పోలీసులు లాఠీ చార్జ్ చేయడాన్ని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తప్పు బట్టారు. పోలీసుల లాఠీ చార్జిలో తీవ్రంగా గాయపడిన రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ యువజన విభాగం కార్యదర్శి శశిధర్‌రెడ్డి తలకు గాయమవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. లింగేశ్వర నగర్ లోని ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈకార్యక్రమంలో మోహిత్ రెడ్డి తోపాటు యంపిపి హేమేంద్రకుమార్ రెడ్డి,నాయకులు కొటాల చంద్రశేఖర్ రెడ్డి,బొజ్జా వెంకటరత్నం,పి.చంద్రశేఖర్ రెడ్డి, మస్తాన్,చెంగల్రాయులు, బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి,కె.వేణుగోపాల్ రెడ్డి,ఒంటి శివశంకర్ రెడ్డి, కోటీశ్వర్ రెడ్డి, పాకాల చరణ్ రెడ్డి, నిరంజన్ రెడ్డి,రమేష్, రెడ్డెప్ప,ఆర్ యస్ మస్తాన్, సూరి,హరి,సిద్దిక్ భాష, తదితరులు పాల్గొన్నారు.

# రైళ్ళల్లో ఆకస్మిక తనిఖీలు

**గంజాయి అక్రమ రవాణా నిర్మూలనకు కృషి.**

కర్నూలు జులై 11 :గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ఈగల్ టీం ఐజి ఆకే రవి కృష్ణ ఐపియస్ ఉత్తర్వుల మేరకు కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ రైళ్ళల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని కర్నూలు పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్బంగా శుక్రవారం కాచిగూడ నుండి గుంటూరు కు కర్నూలు మీదుగా వెళ్లే గుంటూర్ ఎక్స్‌ప్రెస్ రైలు లో ( ట్రైన్ నెంబర్ 17254 ) ని బోగిలను తనిఖీలు చేశారు. గంజాయి, మత్త పదార్ధాల నిర్మూలనకు , అక్రమరవాణాను అరికట్టే విధంగా చర్యలు చేపట్టారు. డ్రగ్స్ పై సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు గాని , స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని పోలీసు అధికారులు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా సమాచారం అందించాలని కోరారు. ఈ తనిఖీలలో ఈగల్ టీం ఎస్సై సుజన్ కుమార్, కర్నూలు టు టౌన్ ఎస్సై సతీష్ కుమార్ యాదవ్, ఈగల్ టీం పోలీసులు, డాగ్స్ స్క్వాడ్ పోలీసులు , రైల్వే ఆర్‌పీఎఫ్ , జి ఆర్ పి పోలీసులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో పర్యటించి సీఎం చంద్రబాబు మోసాలను ప్రజలకు వివరించాలి

**చంద్రబాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ' పేరుతో క్యూర్ కోడ్ ద్వారా మండల స్థాయి నాయకులు .**

**ఆదోని నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం**






ఆదోని జులై 11 :ఆదోని లో రోషన్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన సమావేశం లొ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి అధ్యక్షతన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆదోని నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే వై సాయి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో దివంగతి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి , నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే వై సాయి ప్రతాప్ రెడ్డి , ఎమ్మెల్సీ మధు సుధన్ జిల్లా అధ్యక్షురాలు శశికళ మాట్లాడుతూ ఏడాది పూర్తయినా, అభివృద్ధి,సంక్షేమం శూన్యం కూటమి పాలనలో అంతా చీకట్లు కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పేదల జీవితాల్లో చీకట్లు నింపిందని మండల స్థాయిలో నాయకులు గ్రామాల్లో పర్యటించి సీఎం చంద్రబాబు నాయుడు మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. రెడ్ బుక్ కు భయపడేది లేదు అని రెడ్ బుక్ లను ఎన్నో చూసి రాజకీయాల్లో కొనసాగుతున్నామని,వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉన్న ఐదేళ్ల ఇలాంటి బుక్ లు అమలు చేసి ఉంటే టీడీపీలో ఎవరూ ఉండేవారు కాదన్నారు. ఈ విషయం సీఎం చంద్రబాబు, మంత్రి నారాలోకేష్ లకు కూడా బాగా తెలుసునన్నారు. అబద్ధాలతో పాలన కొనసాగించడంప్రజలను మోసం చేయడమే చంద్రబాబు ప్రభుత్వం అని,గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేసి పేదల ఇళ్లకు నవరత్నాలు చేర్చారన్నారు. అనంతరం 'చంద్రబాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ' పేరుతో క్యూర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరించారు. స్మార్ట్ ఫోన్ ద్వారా కూటమి ఇచ్చిన హామీలు ఎన్ని.. ఎగ్గొట్టినవి ఎన్ని.. అనేది చూసుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా,నియోజవర్గ,మండల,గ్రామాల, అన్ని విభాగాల నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి సతీమణి జన్మదిన వేడుకలు.




శ్రీకాళహస్తి జూలై 11, మనం న్యూస్, శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ జన్మదిన వేడుకలు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలుచోట్ల పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బొజ్జల గోపాల కృష్ణారెడ్డి వెన్నంటే ఉంటూ నియోజకవర్గ అన్ని విధాల అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించిందన్నారు. శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి నందు డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేసి డయాలసిస్ రోగుల అందరి మొహాల్లో వెలుగులు నింపారన్నారు. తన కుమారుడు స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి వెన్నంటే ఉంటూ తండ్రికి తగ్గ తనయుడులా తీర్చిదిద్దుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కంటా రమేష్, కాసరం రమేష్, ఢిల్లీ బాబు, వెంకట ముని, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మన్నేరువాండ్లపల్లెలో సుడిగాలి పర్యటన చేసిన మంత్రి మండిపల్లి...



బిరామాపురం , జులై 11 మనం న్యూస్: శుక్రవారం రోజు సాయంత్రం రామాపురం మండలం, కుమ్మరపల్లి గ్రామం, మన్నేరు వాండ్లపల్లెలో సుడిగాలి పర్యటన చేసి, ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి వారికున్న సమస్యలు తెలుసుకొని వారి సమస్యలను అధికారులకు తెలియజేసిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు. తర్వాత గ్రామంలోని ఇంటింటికి డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వం అందించే పథకాలను అభివృద్ధి చేసిన పనుల గురించి ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మన్నేరు భాస్కర్ మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# రేగడిదిన్నేపల్లిలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



శాంతిపురం మండలం జూలై 11 మనం న్యూస్: మండల పరిధిలోని రేగడిదిన్నేపల్లి గ్రామపంచాయతీలో సుపరిపాలనన తొలి అడుగు-ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని శుక్రవారం మండల పార్టీ అధ్యక్షులు విశ్వనాథ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా టిడిపి నాయకులు ఇంటింటికి వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగుకు సంబంధించిన కరపత్రాలను పంచుతూ ప్రజా సంక్షేమం కోరి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలో తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నేతలు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువ చేసి,వారి జీవితాలలో వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ప్రజలు కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనాదక్షతను,ఇది మంచి ప్రభుత్వమని కొనియాడారు. వృద్ధాప్య,వితంతువు,ఒంటరి మహిళలు, కిడ్నీ బాధితులు,ప్రత్యేక ప్రతిభావంతులకు సకాలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను అందజేస్తున్నారా లేదా కూటమి ప్రభుత్వం పాలన ఎలా ఉందని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ రాజేంద్రప్రసాద్,యూనిట్ ఇన్చార్జ్ రమేష్ రెడ్డి,కుప్పం నియోజకవర్గ బిసి సెల్ ఉపాధ్యక్షులు రమేష్,మండల నాయకులు,కార్యకర్తలు అనికెర పంచాయతీ పార్టీ అధ్యక్షులు,పంచాయతీ బూత్ ఇన్చార్జులు, కుటుంబ సాధికార సారధులు పాల్గొన్నారు.

# సోమల నుంచి కలికిరి కి వచ్చే వాహనాల దారి మళ్లింపు

**కలికిరి సీఐ రెడ్డి శేఖర్ రెడ్డి**

కలికిరి జూలై 11 మనం న్యూస్ :సోమల నుంచి కందూరు పై కలికిరి కి వచ్చే వాహనాలను దారి మల్లించనున్నట్లు సీఐ రెడ్డిశేఖర్ రెడ్డి తెలిపారు. కలికిరి పట్టణం లో 12 వ తేదీ శనివారం నుంచి 15 వ తేదీ మంగళవారం వరకు కలికిరి గ్రామ దేవత శ్రీ ఎల్లమ్మ తల్లి తిరుణాల జరగనున్న నేపధ్యంలో భక్తుల రద్దీ ని దృష్టిలో ఉంచుకుని సోమల నుంచి కలికిరి కి వచ్చే వాహనాలను కందూరు వయా సదుం మీదుగా పీలేరు చేరుకుని అక్కడి నుండి కలికిరి కి రావాలని ఆయన కోరారు. వాహనచోధకులు గమనించి పోలీసు వారికి సహకరించాలని ఆయన కోరారు.



# చాందినీ బండ్ల కు అనుమతి తప్పనిసరి.

**కలికిరి సీఐ రెడ్డి శేఖర్ రెడ్డి**

కలికిరి జూలై 11 మనం న్యూస్ :కలికిరి గ్రామ దేవత శ్రీ ఎల్లమ్మ తల్లి తిరుణాల కు చాందిని బండ్లు కట్టే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు వారి అనుమతిని తప్పనిసరిగా తీసుకోవాలని సీఐ రెడ్డి శేఖర్ రెడ్డి తెలిపారు. చాందిని బండ్ల వద్ద మహిళలతో గాని ట్రాన్స్ జెండర్ లతో గాని డాన్సులు చేయించరాదని తెలిపారు. చాందిని బండ్లు తోలే డ్రైవర్లు మద్యం సేవించరాదని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

